నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కరీంనగర్
గురువారం | నవంబర్ 09, 2023 | www.navatelangana.com





సమయం లేదు మిత్రమా..!

రేపటితో ముగియనున్న నామినేషన్ల గడువు

పోటాపోటీగా అభ్యర్థుల నామినేషన్లు

నేడు, రేపు భారీగా నామినేషన్ల దాఖలు

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రాజకీయం మరింత వేడెక్కింది. నామినేషన్ల దాఖలుకు మరో రెండు రోజులు మాత్రమే సమయం ఉండడంతో ప్రధాన పార్టీల అభ్యర్థులు పోటీ పడి నామినేషన్లు దాఖలు చేస్తున్నారు. నామినేషన్లు వేసేందుకు అభ్యర్థులు పెద్దఎత్తున జన సమీకరణ చేస్తున్నారు. ర్యాలీలు, రోడ్‌షోలతో హోరెత్తిస్తున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 13 నియోజకవర్గాల్లో పెద్ద ఎత్తున ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు ఇండిపెండెంట్లు నామినేషన్లు దాఖలు చేశారు.

నవతెలంగాణ- కరీంనగర్ డెస్క్

కరీంనగర్ నియోజకవర్గంలో ఇప్పటి వరకు 12మంది నామినేషన్లు వేయగా బుధవారం రోజు కరీంనగర్ మంత్రి గంగుల కమలాకర్, ఆలిండియా ఫార్వార్డ్ బ్లాక్ నుంచి అంబటి జోజిరెడ్డి నామినేషన్ వేశారు. చొప్పదండి నుంచి బీఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్, బీజేపీ అభ్యర్థి బొడిగె శోభ నామినేషన్ దాఖలు చేశారు. చొప్పదండి నుంచి ఇప్పటి వరకు మొత్తం 5గురు అభ్యర్థులు నామినేషన్ పత్రాలు సమర్పించారు.

మానకొండూర్ నియోజవర్గంలో ఇప్పటి వరకు మొత్తం ఏడుగురు అభ్యర్థులు నామినేషన్ పత్రాలు సమర్పించారు. బుధవారం కాంగ్రెస్ అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ, బీజేపీ అభ్యర్థి ఆరెపల్లి మోహన్ నామినేషన్లు వేశారు.


హుజురాబాద్ శాసనసభ నియోజకవర్గంకు బుధవారం ఐదు నామినేషన్లు దాఖలు అయ్యాయి. కాంగ్రెస్ అభ్యర్థిగా వొడితల ప్రణవ్ బాబు, బీజేపీ అభ్యర్థిగా ఈటల రాజేందర్ తరపున ఆయన సోదరుడు ఈటల సమ్మయ్య, భారతీయ చైతన్య యువజన పార్టీ అభ్యర్థిగా బావు తిరుపతి, స్వతంత్ర అభ్యర్థిగా కొత్తూరి రమేష్, పీపుల్స్ పా ర్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థిగా గంగారపు తిరుపతిలు నామినేషన్లు దాఖలు చేశారు. ఐదో రోజు వరకు మొత్తం 18 నామినేషన్లు దాఖలయ్యాయి.

హుస్నాబాద్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి పొన్న ప్రభాకర్, బీఆర్ఎస్ అభ్యర్థి వొడితెల సతీష్‌కుమార్ నామినేషన్లు దాఖలుచేశారు. కాగా ఇప్పటి వరకు మొత్తం 12సెట్ల నామినేషన్ పత్రాలు దాఖలయ్యాయి.

మిగతా 2లో...

కరీంనగర్‌లో గంగుల కమలాకర్ నామినేషన్







చొప్పదండిలో కవ్వంపల్లి సత్యనారాయణ



మానకొండూర్‌లో ఆరెపల్లి మోహన్



చొప్పదండిలో సుంకె రవిశంకర్ నామినేషన్

కమ్యూనిస్టు పార్టీలను గెలిపించండి

నవతెలంగాణ-
పెద్దపల్లి : రాష్ట్ర శాసన సభ ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీలను భారీ మెజార్టీతో గెలిపించాలని, మతతత్వ బీజేపీని చిత్తుగా ఓడించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్ పిలుపునిచ్చారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని సిరి ఫంక్షన్ హాల్‌లో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సీపెల్లి రవిందర్ అధ్యక్షతన నిర్వహించిన ఏరియా కమిటీ జనరల్ బాడీ సమావేశంలో భూపాల్ పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీని అడ్డుకునేందుకు అవకాశం ఉన్న మేరకు బలంగా ఉన్న పార్టీలతో కలిసి పని చేయాలన్నారు. సీపీఐ(ఎం) రాష్ట్ర వ్యాప్తంగా 19 స్థానాలలో పోటీ చేస్తుందని తెలిపారు. ప్రజలు, కార్మికులు, కార్షకుల పక్షాన పోరాటం చేస్తున్న సీపీఐ(ఎం) పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో బీజేపీని గెలిపిస్తే విధ్వసం సృష్టిస్తుందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఐ(ఎం) నిరంతరం పోరాటం చేస్తోందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వై. యాకయ్య, జిల్లా కమిటీ సభ్యులు జ్యోతి, కల్లెపల్లి అశోక్ నాయకులు మోదంపల్లి శ్రావణ్, మంద రాజేందర్ బత్తిని సంతోష్,లచ్చయ్య, దేవేందర్, ప్రేమ్ కుమార్,రాయలింగు, చంద్రయ్య,రాజబాబు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీపిఐ(యం) నాయకులు భూపాల్

నవతెలంగాణ
2
కరీంనగర్
గురువారం | నవంబర్ 09, 2023 | www.navatelangana.com

సమయం లేదు మిత్రమా..!

36మంది అభ్యర్థులు

(మొదటి పేజీ తరువాయి)

జగిత్యాల జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో ఇప్పటి వరకు ధర్మపురి నుంచి 7, కోరుట్ల నుంచి 7, జగిత్యాల నుంచి 4 నామినేషన్లు మొత్తంగా 18మంది దాఖలు చేశారు. కాగా బుధవారం ధర్మపురి నుంచి బీజేపీ అభ్యర్థి ఎస్.కుమార్, కోరుట్ల నుంచి బీజేపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్, కాంగ్రెస్ నుంచి జువ్వాడి కృష్ణారావు, జగిత్యాల నుంచి బీజేపీ అభ్యర్థి బోగ శ్రావని నామినేషన్లు దాఖలు చేశారు. నేడు కోరుట్లలో సంజయ్‌కుమార్ బీఆర్ఎస్ నుంచి, జగిత్యాల నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా సంజయ్‌కుమార్ నేడు నామినేషన్ దాఖలు చేయనున్నారు.

పెద్దపలి జిల్లాలోని మూడు నియోజకవర్గాలు రామగుండం, మంథని, పెద్దపల్లిలో ఇప్పటి వరకు 40నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. బుధవారం పెద్దపల్లిలో 16మంది, మంథనిలో 9మంది, రామగుండంలో 11మంది నామినేషన్లు దాఖలు చేశారు. బుధవారం రామగుండం నుంచి స్వతంత్ర్య అభ్యర్థిగా సోమారపు సత్యనారాయణ, మంథని నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా పుట్ట మధుకర్ నామినేషన్లు దాఖలు చేశారు. గురువారం రామగుండం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్, కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ నామినేషన్లు దాఖలు చేయనున్నారు.

రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో ఉన్న వేములవాడ సిరిసిల్ల నియోజకవర్గం పరిధిలో ఇప్పటివరకు 14 నామినేషన్‌లు వేయగా దాంట్లో బుధవారం 7నామినేషన్లు వేశారువ. సిరిసిల్ల కాంగ్రెస్ అభ్యర్థి కేకే మహేందర్ రెడ్డి తరఫున జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు కాముని వనిత నామినేషన్ సెట్ సమర్పించారు. బీజేపీ అభ్యర్థి రాణి రుద్రమారెడ్డి తరఫున మున్సిపల్ మాజీ చైర్మెన్ ఆడేపు రవీందర్ నామినేషన్ పత్రాలు సమర్పించారు. అలాగే వేల మందితో స్వతంత్ర అభ్యర్థిగా లగిసెట్టి శ్రీనివాస్ ర్యాలీగా వచ్చి నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారికి అందజేశారు. అలాగే మరో స్వతంత్ర అభ్యర్థి తాటిపాముల శ్రీనివాస్ ఒక సెట్ నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. అలాగే వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థిగా మహమ్మద్ నజీర్ ధర్మసమాజ్ పార్టీ అభ్యర్థిగా గడ్డం హరీష్ బీజేపీ అభ్యర్థిగా తుల ఉమా తరఫున మహమ్మద్ ఇక్బాల్ నామినేషన్ దాఖలు చేశారు. గురువారం రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కె.తారక రామారావు సిరిసిల్లలోని నామినేషన్ వేయనున్నారు.

15ఏండ్లుగా మీతోనే ఉన్నాం.. ఒక్క అవకాశం ఇవ్వండి

పాడి కౌశిక్‌రెడ్డి సతీమణి శాలినీరెడ్డి

నవతెలంగాణ - వీణవంక



'పదిహేనేండ్లుగా మీతోనే ఉన్నాం.. మీ కష్ట సుఖాల్లో పాలుపంచుకున్నాం.. కొంగు చాచి అడుగుతున్నాం.. ఈ సారి జరిగే ఎన్నికల్లో ఒక్కసారి అవకాశం ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపిస్తే మీతోపాటే మీ కుటుంబ సభ్యుల్లా ఉంటామని' ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి సతీమణి శాలినీరెడ్డి మహిళలను ప్రార్థించారు. ఆమె మండలంలోని రెడ్డిపల్లి, ఘన్ముక్లతో పాటు పలు గ్రామాల్లో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ ముసిపట్ల రేణుకాతిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ రాయిశెట్టి లతాశ్రీనివాస్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ - గన్నేరువరం



మండల వ్యాప్తంగా బీఆర్ఎస్ అధ్యక్షుడు గంప వెంకన్న ఆధ్వర్యంలో గడప గడపకు ప్రచారం జోరుగా కొనసాగుతుంది. బుధవారం కాసింపేట గ్రామంలో సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు తీగల మోహన్‌రెడ్డి, రైతుబంధు మండలాధ్యక్షుడు బద్దం తిరుపతిరెడ్డి, ఎంపిటిసి ఎలేటి స్వప్నచంద్రారెడ్డి, కర్నే చంద్రయ్య, జీల తిరుపతి, కుసుంబ నవీన పాల్గొన్నారు.

పశువులకు వైద్య శిబిరం

నవతెలంగాణ - తిమ్మాపూర్

పాడి పశువుల పునరుత్పత్తి వ్యవస్థ లోపాల పునరుద్ధరణా నైపుణ్యాల పెంపొందింపు అనే అంశంపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమంలో భాగంగా బుధవారం తిమ్మాపూర్ మండలంలోని పోరండ్ల, మల్లాపూర్ గ్రామాలలో కరీంనగర్ ప్రాంతీయ పశు సంవర్ధక శిక్షణా కేంద్రం ఆధ్వర్యంలో పాడి పశువుల ఉచిత గర్భకోశ వ్యాధుల నివారణా శిబిరాలు బుధవారం నిర్వహించారు. 65 గేదెలకు, 80 ఆవులకు పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేశారు. శిక్షణా కేంద్రం అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎన్.లింగారెడ్డి, బోధనా నిపుణులతోపాటు మండల పశు వైద్యాధికారి డాక్టర్ సురేందర్‌రెడ్డి, సహాయ సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమంగా మద్యం అమ్మితే కఠిన చర్యలు

ఎక్సైజ్ సీఐ ఎండి అక్బర్ హుస్సేన్

నవతెలంగాణ - జమ్మికుంట



అక్రమంగా మద్యం, సరఫరా చేసినా అమ్మినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జమ్మికుంట ఎక్సైజ్ సీఐ ఎండి అక్బర్ హుస్సేన్ అన్నారు. బుధవారం ఎక్సైజ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జమ్మికుంట ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని మూడు మండలాలైన జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక మండలాల్లో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు మొత్తము 184 కేసులు నమోదు చేశామన్నారు. 130 మందిని ముందస్తుగా బైండోవర్ చేశామన్నారు. గంజాయి సరఫరా, అమ్మకం, గుడుంబా, అక్రమంగా మద్యం రవాణా, అమ్మకాలపై సమాచారం ఉన్న టోల్ ఫ్రీ నెంబర్ 80192 63862కి ఇవ్వాలన్నారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడికి గాయాలు

నవతెలంగాణ - శంకరపట్నం



బైకును ఆటో ట్రాలీ ఢీకొట్టిన ప్రమాదంలో ఓ వృద్ధుడు తీవ్రంగా గాయపడ్డాడు. తిమ్మాపూర్ మండలం మొగిలిపాలెం గ్రామానికి చెందిన నక్క మొండయ్య బుధవారం కేశవపట్నం వచ్చి తిరిగి వెళ్తున్నాడు. కేశవపట్నం శివారులో రైస్ మిల్ దగ్గర కరీంపేట నుండి వస్తున్న ఆటో ట్రాలీ బైక్‌ను ఢీకొట్టింది. నక్క మొండయ్య తలకు, కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు చూసి 108కి ఫోన్ చేయడంతో సిబ్బంది ఈఎంటి సతీష్‌రెడ్డి, పైలెట్ గోపికృష్ణ సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రునికి ప్రథమ చికిత్స అందిస్తూ కరీంనగర్ ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించినట్టు తెలిపారు.

పౌర సరఫరాల శాఖ చైర్మెన్‌ను కలిసిన చెన్నమల్ల చైతన్య

నవతెలంగాణ-కరీంనగర్



రాష్ట్ర పౌర సరఫరాల శాఖ చైర్మెన్ సర్దార్ రవీందర్ సింగ్, సుడా చైర్మెన్, బీఆర్ఎస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు జివి.రామకృష్ణారావును బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకుడు, శాతవాహన యూనివర్సిటీ జేఏసీ చైర్మెన్ వ్యవస్థాపక అధ్యక్షులు చెన్నమల్ల చైతన్య మర్యాదపూర్వకంగా కలిసారు. ఇటీవల బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన తర్వాత వీరిని బుధవారం స్థానిక కరీంనగర్ జిల్లాలో వారి కార్యాలయాల్లో మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా చెన్నమల్ల చైతన్య మాట్లాడుతూ.. ఉద్యమ సమయంలో ఉద్యమించిన జ్ఞాపకాలను గుర్తు చేసుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రవీందర్ సింగ్, జీవీ రామకృష్ణ రావు లు మాట్లాడుతూ..చెన్నమల్ల చైతన్య కరీంనగర్‌లో తెలంగాణ ఉద్యమం సమయంలో విద్యార్థి జేఏసీని స్థాపించడంలో ప్రధాన పాత్ర పోషించారని అన్నారు. బీఆర్ఎస్‌లో చేరడం చాలా సంతోషమని, భవిష్యత్తులో మంచి స్థాయిలో ఉండాలని, క్రమశిక్షణ తోటి ఉంటూ పార్టీ బలోపేతం కోసం పని చేయాలని కోరారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు శనిగరం అరుణ్ కుమార్, గడ్డమీది రాజశేఖర్, గడ్డమీద రాకేష్, సుర రామ్ యాదవ్, ముల్కల విజయ్, బండ అశోక్, అభిలాష్, చందు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ - ఇల్లందకుంట

టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఇల్లందకుంట మండల కార్యాలయంలో అధ్యక్షుడు ఇంగిలే రామారావు ఆధ్వర్యంలో నిర్వహించి కేక్ కట్‌చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు, ఇల్లంతకుంట ఉపసర్పంచ్ డి.తిరుపతి, మల్లేష్, సంపత్, రామకృష్ణ పాల్గొన్నారు.

చొప్పదండిలో ఐదు నామినేషన్లు

నవతెలంగాణ - చొప్పదండి

చొప్పదండి నియోజకవర్గ కేంద్రంలోని ఎన్నికల కార్యాలయంలో బుధవారం ఆరోరోజు 5 నామినేషన్ పత్రాలను దాఖలు చేసినట్లుగా ఎన్నికల అధికారి ప్రఫుల్ దేశాయ్ తెలిపారు. బీఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్ 1, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థిగా బంగారి మాధవి 1, బీజేపీ అభ్యర్థి బొడిగె శోభ తరఫున ఆమె కూతురు నామినేషన్ వేయగా, బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి కొంకటి శేఖర్ రెండు సెట్ల నామినేషన్ వేశారు. ఇప్పటివరకు ఆరు నామినేషన్‌లు దాఖలు అయినట్టు ఎన్నికల అధికారి తెలిపారు.

మద్యం పట్టివేత



నవతెలంగాణ - తిమ్మాపూర్

తిమ్మాపూర్ సర్కిల్ పరిధిలోని కొండపలకల గ్రామంలో తనిఖీలు చేపడుతుండగా గ్రామానికి చెందిన గుర్రం మహేందర్ అనే వ్యక్తి తన ది చక్ర వాహనంపై 27 మద్యం బాటిళ్లు అక్రమంగా మద్యం రవాణా చేస్తుండగా మద్యాన్ని, ద్విచక్ర వాహనాన్ని స్వాధీన పరుచుకొని కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ ఇంద్ర ప్రసాద్ తెలిపారు. ఈ తనిఖీలలో ఎస్ఐలు సరిత, శ్రీకాంత్ సిబ్బంది కొండల్‌రెడ్డి, రాజేశం నరేష్, సురేష్, రజిత పాల్గొన్నారు.

గంగుల నామినేషన్ ర్యాలీలో బీఆర్ఎస్ శ్రేణులు

నవతెలంగాణ - కొత్తపల్లి



కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా గంగుల కమలాకర్ నామినేషన్ దాఖలు చేస్తున్న సందర్భంగా కొత్తపల్లి పట్టణానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు అధిక సంఖ్యలో తరలివెళ్లి ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కొత్తపల్లి మున్సిపల్ చైర్మెన్ రుద్ర రాజు, నాయకులు నందెల్లి ప్రకాష్, సుంకె సత్యం, అనుమల్ల చంద్రమౌళి, నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

బీఎస్పీని బలపరచండి

హుజురాబాద్ అభ్యర్థి పల్లె ప్రశాంత్‌గౌడ్

నవతెలంగాణ - జమ్మికుంట



బహుజనులందరూ ఏకతాటిపై ఉండి బీఎస్పీని బలపరిచి ఏనుగు గుర్తుకే ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ హుజురాబద్ అభ్యర్థి పల్లె ప్రశాంత్‌గౌడ్ కోరారు. బుధవారం జమ్మికుంట పట్టణంలో ఆ పార్టీ ప్రచారరథాలను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో బీఎస్పీ హుజురాబాద్ ఇన్‌చార్జి వాసాల రామస్వామి, నాయకులు మేకల రవీందర్, మారపల్లి స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి వొడితల ప్రణవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సదయ్య

నవతెలంగాణ - జమ్మికుంట



కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ అభ్యర్థి వొడితల ప్రణవ్‌బాబును చేయి గుర్తుపై ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొలుగూరి సదయ్య అన్నారు. బుధవారం జమ్మికుంట దుర్గా కాలనీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అలాగే పార్టీ పట్టణ అధ్యక్షుడు కసుబోసుల వెంకన్న ఆధ్వర్యంలో పట్టణంలోని పలు వార్డులలో గడపగడపకు ప్రచారం చేశారు. నాయకులు నాగేందర్, పోతుల శ్రీనివాస్, గడ్డం రమేష్, ఎడ్ల మహేందర్, గుర్రపు ప్రవీణ్, లోకిని అంజీ, న్యాలకంటి భద్రయ్య పాల్గొన్నారు.

మీవాడిని ఆశీర్వదించండి.. ప్రజా సేవకుడిగా పనిచేస్తా..

ఏఐఎఫ్‌బీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి జోజిరెడ్డి

నవతెలంగాణ - కరీంనగర్

'మీలో ఒకడిని.. మీవాడిని.. ఒక్కసారి అవకాశం ఇచ్చి ఆశీర్వదించండి.. అభివృద్ధి చేసి ప్రజాసేవకుడిగా పనిచేస్తానని' కరీంనగర్ నియోజకవర్గ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి జోజిరెడ్డి అన్నారు. బుధవారం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రజల్లో ఒకడిగా 40సంవత్సరాలుగా పనిచేస్తున్నట్టు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవిర్భావం తరువాత చాలా పార్టీల్లో చేరాలని కోరిన వాటి సిద్ధాంతాలు నచ్చక చేరలేదన్నారు. నేతాజి సుభాష్ చంద్రబోస్ ఆశయాలతో ఏర్పడిన ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలో చేరినట్లు తెలిపారు. బీజేపీ, బీఆర్ఎస్,



కాంగ్రెస్ పార్టీలు ఒక్కటేనని ఆరోపించారు. కరీంనగర్‌లో విధేయుడినైన తన పార్టీ సింహం గుర్తుకు ఓటు వేసి ప్రజలు ఆశీర్వదించాలని కోరారు.

ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా..

ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి

నవతెలంగాణ - వీణవంక



అసెంబ్లీ ఎన్నికలల్లో కారు గుర్తుకు ఓటు వేసి ఒక్కసారి అవకాశం ఇచ్చి గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని హుజురాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. మండలంలోని బ్రాహ్మణపల్లి, మల్లన్నపల్లి, ఘన్ముక్ల, రెడ్డిపల్లి గ్రామాల్లో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. తనకు ఒక్క అవకాశం ఇస్తే రూ.1000 కోట్లతో అభివదద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.

మండలంలోని రెడ్డిపల్లి, ఘన్ముక్ల గ్రామాల్లో మహిళలు, యువకులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి డ్యాన్స్ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ముసిపట్ల రేణుకాతిరుపతిరెడ్డి, జెడ్పీటీసీ మాడ వనమాల సాధవరెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గెలిపిస్తే సిద్దిపేట తరహాలో అభివృద్ధి చేస్తా

నవతెలంగాణ - జమ్మికుంట

ఎమ్మెల్యేగా గెలిపిస్తే సిద్దిపేట తరహాలో హుజురాబాద్‌ను అభివృద్ధి చేసి చూపిస్తానని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ప్రభుత్వ విప్ పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పాపయ్యపల్లి, బిజిగిరి షరీఫ్ గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సుంకె రవిశంకర్ విజయం తథ్యం

ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్

నవతెలంగాణ - చొప్పదండి



రాష్ట్రంలో బీఆర్ఎస్ చేపట్టిన అభివృద్ధి సంక్షేమానికే మరోసారి పట్టం కట్టండని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. బుధవారం చొప్పదండి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్ నామినేషన్ కార్యక్రమం అనంతరం ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో చేసిన అభివృద్ధితో సుంకె రవిశంకర్ విజయం తథ్యం అని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

గంగుల కమలాకర్‌ను గెలిపించాలి

డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపరాణీహరిశంకర్

నవతెలంగాణ - కరీంనగర్



కరీంనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల కమలాకర్‌ను అత్యధిక మెజారిటితో గెలిపించాలని డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపరాణిహరిశంకర్ కోరారు. బుధవారం గంగుల కమలాకర్ నామినేషన వేస్తున్న సందర్భంగా డిప్యూటీ మేయర్ ఆధ్వర్యంలో 37వ డివిజన్ ప్రజలు, మహిళలు, బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కరీంనగర్ నియోజకవర్గ అభివృద్ధి గంగుల కమలాకర్‌తోనే సాధ్యమన్నారు. అభివృద్ధిని గమనించి మరోసారి గంగుల కమలాకర్‌కే ఓటువేసి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు.

మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ - జమ్మికుంట

జమ్మికుంట పట్టణానికి చెందిన మహా దేవుని భాస్కర్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. చిన్నతనం నుండి కలిసి మెలిసి తిరిగి, ఒకే పాఠశాలలో చదువుకొని ఆత్మీయంగా 40 సంవత్సరాలు కలిసిమెలిసి ఉన్న స్నేహితుడు మృతిచెందగా అతని కుటుంబానికి మిత్రులు 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఇందిరానగర్‌లో దశదిన కర్మ సందర్భంగా అందజేశారు. అయిత రాధాకృష్ణ, భాస్కర్, గుడివాడ సతీష్, అయితు కృష్ణమూర్తి, శ్రీనివాస్, మంచాల రాంబాబు, దొడ్డే శ్యామ్, కొండ్లె నాగేష్, రాజు, రావికంటి శ్రీధర్, శ్రీరామోజు రాజేంద్రప్రసాద్, మహాదేవుని శేఖర్, బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ బీసీ జపం చేస్తే ప్రజలు నమ్మరు

ఏఐసీసీ అధికార ప్రతినిధి డాలి శర్మ

నవతెలంగాణ - హుజురాబాద్

ఒక రాష్ట్రానికి పార్టీ అధ్యక్షుడిగా బీసీ వ్యక్తినే తొలగించిన బీజేపీ రాష్ట్రానికి బీసీ ముఖ్యమంత్రిని చేస్తానంటే ప్రజలు నమ్మేదెలా అని ఏఐసీసీ అధికార ప్రతినిధి డాలిశర్మ అన్నారు. బుధవారం హుజూరాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ.. బీసీ సామాజిక తరగతికి చెందిన బండి సంజయ్‌ని పార్టీ అధ్యక్షుడిగా తొలగించి ఆయన స్థానంలో రెడ్డి వ్యక్తిని ప్రధాని మోడీ నియమించారని అలాంటి పార్టీ వారు తెలంగాణలోని ఓట్ల కోసం బీసీ జపం చేస్తే ప్రజలు విశ్వసించారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో బీసీ వ్యక్తిని ముఖ్యమంత్రి చేసిందని.. ఆచరించే మాటలే కాంగ్రెస్ పార్టీ చెబుతుందని ఇదే దానికి నిదర్శనం అని అన్నారు. రాష్ట్రంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం బీజేపీకి బీ టీమ్‌గా ఉందన్నారు. అందుకే లిక్కర్స్ స్కాంలో అడ్డంగా చిక్కిన సీఎం కూతురు కవితను బీజేపీ ప్రభుత్వమే కాపాడుతుందని ఆరోపించారు. అభ్యర్థి ప్రణవ్‌బాబు మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉఉంటూ సేవ చేస్తానని అన్నారు. సమావేశంలో ఏఐసీసీ రాష్ట్ర పరిశీలకులు క్రిష్టఫర్ తిలక్, నాయకులు నాగవెల్లి మధు, పత్తి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏఐసీసీ అధికార ప్రతినిధి డాలి శర్మ

హుజురాబాద్‌లో ఐదు నామినేషన్లు

నవతెలంగాణ - హుజురాబాద్

హుజురాబాద్ శాసనసభ నియోజకవర్గంలో ఐదో రోజు బుధవారం ఐదు నామినేషన్లు దాఖలు అయినట్లు రిటర్నింగ్ అధికారి ఎస్.రాజు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా వొడితల ప్రణవ్ బాబు, బీజేపీ అభ్యర్థిగా ఈటల రాజేందర్ తరపున ఆయన సోదరుడు ఈటల సమ్మయ్య, భారతీయ చైతన్య యువజన పార్టీ అభ్యర్థిగా బావు తిరుపతి, స్వతంత్ర అభ్యర్థిగా కొత్తూరి రమేష్, పీపుల్స్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థిగా గంగారపు తిరుపతి నామినేషన్లు దాఖలు చేశారని కాగా తిరుపతి మరొక సెట్టు స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారని తెలిపారు. ఐదో రోజు వరకు మొత్తం 18 నామినేషన్లు దాఖలైనట్లు తెలిపారు.



నామినేషన్ ఇస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి వొడితల ప్రణవ్‌బాబు

సీపీఐ నేతలను కలిసిన కాంగ్రెస్ అభ్యర్థి శ్రీనివాస్



నవతెలంగాణ - కరీంనగర్ : కరీంనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పురమల్ల శ్రీనివాస్ బుధవారం కరీంనగర్‌లోని సీపీఐ జిల్లా కార్యాలయానికి వెళ్లి సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి, జిల్లా కార్యదర్శి మర్రి వెంకట స్వామి, నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్‌రెడ్డిని కలిసారు. తన గెలుపు కోసం సీపీఐ సహకారం కావాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజు, కిన్నెర మల్లవ్వ, నాయకులు మణికంఠ రెడ్డి, కేదారి యుగేందర్, మహేందర్, సదాశివ, రాయమల్లు సంపత్ పాల్గొన్నారు.

'హుజురాబాద్ పీవీ జిల్లాగా ఏర్పాటు చేయాలి'

నవతెలంగాణ - శంకరపట్నం



హుజురాబాద్ కేంద్రంగా పీవీ జిల్లా ఏర్పాటు చేయాలని జిల్లా సాధన సమితి శంకరపట్నం మండల కమిటీ కన్వీనర్ బాణాల శ్యాంసుందర్ డిమాండ్ చేశారు. శంకరపట్నం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద బుధవారం కరపత్రాలు విడుదల చేశారు. మండల వ్యవస్థాపక కన్వీనర్ కొరిమి వెంకటస్వామి, నాయకుడు ఎండి ఆరిఫ్, గోపు వీరమల్లు, మహమ్మద్ హుస్సేన్, మంకయ్య, రాజు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి ప్రచారం..

నవతెలంగాణ - తిమ్మాపూర్ : మండలంలోని పోరండ్ల, మల్లాపూర్, ఇందిరానగర్ గ్రామాలలో మానకొండూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ బుధవారం ఎన్నికల ప్రచారం చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మోరపెల్లి రమణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్ఎల్ గౌడ్, చింతల లక్ష్మారెడ్డి, జిల్లా కార్యదర్శి మామిడి అనిల్, గోగురి నరసింహారెడ్డి, కొత్త రాజిరెడ్డి, మాచర్ల అంజయ్య గౌడ్, అనిల్, మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.



హుస్నాబాద్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి వొడితల సతీష్‌కుమార్, కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ బుధవారం నామినేషన్ పత్రాలు అందజేశారు. - నవతెలంగాణ - సైదాపూర్

ప్రజల ఆశీస్సులు కావాలి

కాంగ్రెస్ అభ్యర్థి ప్రణవ్ బాబు

నవతెలంగాణ - హుజురాబాద్

రాజకీయాల్లో మార్పు కోసం అరాచకాలు, దౌర్జన్యాలు అరికట్టడానికే ప్రజల ముందుకు వస్తున్నానని, ప్రజల ఆశీస్సులు కావాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్ బాబు అన్నారు. బుధవారం హుజరాబాద్ పట్టణ శివారులోని కేసి క్యాంపులో మీడియా పాయింట్ వద్ద విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచిన కాంగ్రెస్ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. రైతులు, మహిళలు, విద్యార్థులు, యువకుల అభివృద్ధి కోసం పాటుపడతా నని అన్నారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకు లు పత్తి కృష్ణారెడ్డి, సొల్లు బాబు, ఆలేటి సుశీల, పుష్పలత, అప్సర్, శ్రీనివాస్‌రెడ్డి, కిరణ్‌రెడ్డి పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహనా కార్యక్రమం

నవతెలంగాణ - హుజురాబాద్

హుజురాబాద్ పట్టణంలోని శాతవాహన పాఠశాలలో బుధవారం బ్లూ కోట్స్ పోలీసులు చట్టాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వి.వెంకటేశ్వర్లు, పోలీసులు షౌకత్ అలీ, కుమార్, రఫీక్, శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి'



నవతెలంగాణ - సైదాపూర్ : మండలంలోని వెంకటేశ్వర్ల పల్లి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుందని, మ్యానిఫెస్టో వివరిస్తూ హుస్నాబాద్‌లో వొడితేల సతీష్ కుమార్‌ను గెలిపించాలని కోరారు. సీనియర్ నాయకులు విధ్యాన్‌రెడ్డి, పైడిపల్లి రవీందర్ గౌడ్, బోనగిరి అనిల్, వేముల సాయి పాల్గొన్నారు.

మాదిగల విశ్వరూపం మహాసభ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ - గంగాధర : గంగాధర మండలం ర్యాలపల్లి గ్రామంలో మాదిగల విశ్వరూపం మహాసభ వాల్ పోస్టర్లను ఎమ్మార్పీఎస్ నాయకులు ఆవిష్కరించారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలనే డిమాండ్‌తో నవంబర్ 11న హైదరాబాద్‌లో నిర్వహించే మాదిగల విశ్వరూపం మహాసభను విజయవంతం చేయాలని నాయకులు కోరారు. ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి బచ్చలకూరి వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి అనిల్, నాయకులు బెజ్జంకి నర్సయ్య, బెజ్జంకి ఎల్లయ్య, ఎలగందుల మల్లయ్య, గసికంటి అమృత, సామర్ల వజ్రమ్మ, బెజ్జంకి ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ - తిమ్మాపూర్ : మండలంలోని నుస్తులాపూర్ గ్రామానికి చెందిన మాల కుల సంఘ సభ్యులు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు, గ్రామ సర్పంచ్ రావుల రమేష్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. కార్యక్రమంలో మాల కుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు దొంత శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రోడ్డ అనిల్, ఉపాధ్యక్షుడు దొంత రమేష్ , ప్రధాన కార్యదర్శి మామిడి కనుకయ్య, గౌరవ అధ్యక్షుడు పురం బాబు, ఉపసర్పంచ్ బేతి శ్రీనివాస్‌రెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

రెండు గంటల్లోనే ఛేదించిన కేసు

- ఇద్దరు నిందుతుల అరెస్ట్
- రూ.2,30,000లు, బైక్ స్వాధీనం
- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

నవతెలంగాణ-సిరిసిల్ల: దొంగతనం కేసును సిరిసిల్ల పోలీసులు రెండు గంటల్లోనే ఛేదించారు. కేసులో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద 2,30,000 రూపాయలు, బైక్ స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సిరిసిల్ల పట్టణం అంబేద్కర్‌నగర్‌కు చెందిన సిలుముల రాజనర్సు అనే వ్యక్తి మంగళవారం పట్టణంలోని యూనియన్ బ్యాంక్‌లో తన పెన్షన్ డబ్బులు 2,30,000 రూపాయలు వేయడానికి నడుచుకుంటూ నటరాజ్ థియేటర్ మార్గంలో వెళ్లే క్రమంలో పట్టణంలోని సుభాష్ నగర్‌కు చెందిన కవ్వంపెల్లి హరీష్, శాప అరవింద్ ఇద్దరు బైక్ మీద వచ్చి, రాజనర్సును కొట్టి డబ్బులను లాక్కొని పారిపోయారని సిలుముల శంకర్ నారాయణ ఫిర్యాదు చేశారన్నారు. వెంటనే స్పందించిన సిరిసిల్ల టౌన్ ఇన్‌స్పెక్టర్ బి.ఉపేందర్ తన క్రైమ్ టీమ్ సిబ్బంది, సీసీఎస్ సీఐ రవీందర్, సిబ్బందితో కలిసి రెండు గంటల వ్యవధిలోనే సిరిసిల్లాలోని సుభాష్‌నగర్ వాటర్ టాంక్ వద్ద పట్టుకొని నిందితుల నుంచి దొంగిలించిన 2,30,000 రూపాయలు, ద్విచక్రవాహనంను సీజ్ చేసి కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్పీ చెప్పారు. దొంగతనం కేసులో చాకచక్యంగా వ్యవహరించి రెండు గంటల్లో నిందితులను పట్టుకున్న టౌన్ సీఐ ఉపేందర్, టాస్క్‌ఫోర్స్ సీఐ రవీందర్, సిబ్బంది పుల్కమ్ శ్రీనివాస్, శ్రీకాంత్, ఆక్సర్, తిరుపతి లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సమావేశంలో డిఎస్పీ ఉదయ్‌రెడ్డి, సీఐ ఉపేందర్, సిబ్బంది శ్రీనివాస్, శ్రీకాంత్, గోపాల్ ఉన్నారు.


నిందితులను అరెస్టు చూపుతున్న ఎస్పీ అఖిల్ మహాజన్

ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైనది


ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

నవతెలంగాణ-ఇల్లంతకుంట:
ప్రజాస్వామ్య దేశంలో ప్రతి పౌరుడు ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎస్ఐ సుధాకర్ పేర్కొన్నారు. మండ లంలోని వివిధ గ్రామా ల్లో బుధవారం నిర్వహించిన కేంద్ర పోలీస్ బలగాలతో నిర్వహించిన కవాత్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండలంలోని సమస్యాత్మక గ్రామాల్లో ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది భూమయ్య సత్యనారాయణ, మధు, తిరుపతి, శ్రీనివాస్, కేంద్ర బలగాలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు


పార్టీలోకి ఆహ్వానిస్తున్న అభ్యర్థి కవ్వంపల్లి

నవతెలంగాణ-ఇల్లంతకుంట:
బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు భారీ మొత్తంలో బుధవారం కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. మాన కొండూరు నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో పార్టీలోకి ఆహ్వానించారు. మండల కేంద్రంలో ఇంటింటా ప్రచారం కొనసాగించారు. మండల యువజన సంఘాల అధ్యక్షుడు అమర్‌తో పాటు సీనియర్ యువ నాయకుడు మామిడి రాజు కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమములో మండల అధ్యక్షుడు రాఘవరెడ్డి, ఎంపీపీ రమణారెడ్డి, ఐలయ్యయాదవ్, రాజేందర్‌రెడ్డి, వినయ్, వెంకట్ తదితరులున్నారు.

నాణ్యమైన భోజనాన్ని అందజేయాలి


ఉపాధ్యాయుడి నుంచి వివరాలు తెలుసుకుంటున్న డీఈవో రమేష్

నవతెలంగాణ-సిరిసిల్లటౌన్
విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందజేయాలని డీఈవో రమేష్ కుమార్ మధ్యాహ్న భోజన నిర్వాహ కులకు సూచించారు. బుధ వారం సిరిసిల్ల మున్సిపల్ పరిధి చంద్రంపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు ప్రతిరోజు ఉదయం అల్పాహారం అందించేందుకు చర్యలు చేపట్టాలని, నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మాట్లాడారు. పదో తరగతి ప్రత్యేక తరగతులు, తదితర సంబంధిత విషయాల గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ప్రధాన ఉపధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు పద్మ రవి, శ్రీనివాస్, రమ, హరిత రాణి, త్రివేణి, లతలు తదితరులు ఉన్నారు.

జీపీ బకాయి వేతనాలను వెంటనే ఇప్పించాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోడం రమణ

నవతెలంగాణ-సిరిసిల్ల రూరల్:
గ్రామ పంచాయతీకి రావాల్సిన బకాయి వేతనాలు వెంటనే ఇప్పించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోడం రమణ అన్నారు. సీఐటీయూ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్‌లో జిల్లా పంచాయతీ అధికారి రవీందర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కోడం రమణ మాట్లాడుతూ జిల్లాలో గ్రామపంచాయతీ కార్మికులకు రావాల్సిన పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని సమ్మె కాలం వేతనాలను అందించాలని ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేయాలని తదితర డిమాండ్లతో వినతి పత్రాన్ని అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు మల్యాల నర్సయ్య, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు మూషం రమేష్, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు బుర్ర శ్రీనివాస్, లింగంపల్లి కృష్ణవేణి, లక్ష్మణ్, అంజయ్య, నర్సయ్య, శ్రీనివాస్, రవీందర్, నరేష్, చంద్రయ్య పాల్గొన్నారు.


జిల్లా పంచాయతీ అధికారికి వినతిపత్రాన్ని అందజేస్తున్న రమణ

బెల్ట్ షాపుల నిర్వాహకులపై కేసు నమోదు

- ఎస్ఐ దాస సుధాకర్

నవతెలంగాణ-ఇల్లంతకుంట:
నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న బెల్ట్ షాపుల నిర్వాహకులపైన బుధవారం కేసు నమోదు చేసినట్లు ఇల్లంతకుంట ఎస్సై డి.సుధాకర్ తెలిపారు. మండలంలోని పెద్ద లింగాపురం గ్రామంలోని డాబాలో బెల్ట్‌షాపు నిర్వహిస్తూ అక్రమంగా మద్యాన్ని విక్రయిస్తురన్నా సమాచారం మేరకు మంగళవారం రాత్రి పోలీస్ సిబ్బంది చేరుకొని మద్యాన్ని విక్రయిస్తున్న షేరఎళ్లం షాపు నుంచి 24 బీర్ బాటిళ్లు, నాలుగు లీటర్ల మద్యం సీజ్ చేసి అతనిపైన కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. మద్యాన్ని పట్టుకున్న కానిస్టేబుల్‌లు అనిల్, మధులను ఎస్సై అభినందించారు.


పట్టుబడిన మద్యం సీసాలతో పోలీసులు

ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించుకోవాలి

నవతెలంగాణ-చందుర్తి:
ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించుకోవాలని సీఐ కిరణ్‌కుమార్ అన్నారు. బుధవారం అనంతపల్లి, ఆశిరెడ్డిపల్లి, నర్సింగపూర్, తిమ్మాపూర్, రామన్నపేట గ్రామాల్లో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రజలు ప్రశాంతంగా ఓటింగ్ వేయాలని అన్నారు. ఆయన వెంట ఎస్సై అశోక్ ఉన్నారు.


ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

న్యాయవాదుల సంపూర్ణ మద్దతు కేటీఆర్‌కే

నవతెలంగాణ-సిరిసిల్లరూరల్:
ఎన్నికల్లో భాగంగా న్యాయవాదుల సంపూర్ణ మద్దతు కేటీఆర్‌కేనని సీనియర్ న్యాయవాది తంగళ్ళపల్లి వెంకటి తెలిపారు. బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేటీఆర్‌ని ఈ ఎన్నికల్లో లక్ష మెజారిటీతో గెలిపించాలని అన్నారు. న్యాయవాదుల సంక్షేమానికి అడగకుండానే ముఖ్యమంత్రి కేసీఆర్ 100 కోట్లు మంజూరు చేశారని తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా అభివృద్ధి పథంలో మందుకు తీసుకెళ్లారని తెలిపారు. ఈ సమావేశంలో న్యాయవాదులు బోద్దులే రాజేష్, కిషోర్, కడగండ్ల తిరుపతి, సుమన్, శ్రీనివాస్, శంకర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సీనియర్ న్యాయవాది వెంకటి

సులబ్‌కు దారేది..!


మండల కేంద్రంలో ప్రయాణికులకు సులబ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టారు. సులబ్ ఎదుట వివిధ పార్టీలకు చెందిన జెండా గద్దెలు ఉన్నాయి. ప్రజలు మూత్రశాల లోపలికి వెళ్లాలంటే దారి లేకుండా పోయింది. - నవతెలంగాణ-చందుర్తి

మోసపూరిత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడిద్దాం

- కాంగ్రెస్ నేత కేకే మహేందర్‌రెడ్డి

నవతెలంగాణ-సిరిసిల్ల
మోసపూరిత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడించాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కేకే మహేందర్‌రెడ్డి అన్నారు. సిరిసిల్లలోని తంగాళ్ళపల్లి మండల అధ్యక్షుడు ప్రవీణ్ ఆధ్వర్యంలో పలువురు వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షురాలు లింగం రాణి, తంగళ్లపల్లి రెడ్డి సంఘం మాజీ అధ్యక్షుడు గంగ రాజీరెడ్డి, నేరెళ్ల బీఎస్పీ అధ్యక్షుడు ఆనంద్ ఆధ్వర్యంలో పలువురు నేతలు కాంగ్రెస్‌లో చేరారు. కేకే మహేందర్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జలగం ప్రవీణ్, భూపతి, సుద్దాల శ్రీనివాస్, లక్ష్మీరాజం, శ్రీకాంత్, మునిగ రాజు, భారత్, పరశురాములు, హారిక, సరిత, భాగ్య, శంకర్, లక్ష్మణ్, యూత్ కాంగ్రెస్ సభ్యులు పాల్గొన్నారు


పార్టీలోకి ఆహ్వానిస్తున్న కేకే మహేందర్ రెడ్డి

మాదిగ ఉపకులాల విశ్వరూప మహసభను విజయవంతం చేయండి

- మాదిగ జిల్లా కోఆర్డినేటర్ కానపురం లక్ష్మణ్

నవతెలంగాణ-ఎల్లారెడ్డిపేట
ఈనెల 11న హైదరాబాద్‌లో జరిగే మాదిగలు, ఉపకులాల విశ్వరూప మహసభను విజయవంతం చేయాలని మాదిగా జిల్లా కోఆర్డినేటర్ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు కానపురం లక్ష్మణ్ కోరారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బుధవారం విశ్వరూప మహసభ పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు రాజయ్య, హన్మంతు, ఎల్లయ్యలు పాల్గొన్నారు.


పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

ఆపదలో అండగా ఉంటాం...

నవతెలంగాణ-ఎల్లారెడ్డిపేట
ఆపదలో అండగా ఉంటామని చిన్ననాటి స్నేహి తులు తన మిత్రుడు రాజు తండ్రి మృతి చెందగా ఆ కుటుంబానికి బుధవారం బియ్యం వితరణ చేశారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన బుర్క లింగం నాలుగు రోజుల క్రితం అకాల మరణం చెందాడు. ఆ కుటుంబాన్ని ఆదుకోవడానికి భీమ్ యువత ముందుకు వచ్చారు. 50 కిలోల బియ్యాన్ని ఆ కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో భీమ్ యువత ప్రతినిధి గడ్డం జితేందర్, ఈసరి నరేందర్, బుర్క ధర్మేందర్, లింగాల సందీప్, గుంటుకు రవి, బుర్క సత్యనారాయణ, ఈసరి కిరణ్, కారం కిషోర్, కొత్త అరుణ్, కొప్పెల్లి రమేష్, మంగు రపు రాజు, జంగం ఉన్నారు.


బియ్యం వితరణ చేస్తున్న భీమ్ యువత

బొగ్గు బావులను జాతీయం చేసింది కాంగ్రెస్సే

ఐఎన్‌టీయూసీ జనరల్ సెక్రెటరీ జనక్ ప్రసాద్

నవతెలంగాణ-యైటింక్లయిన్‌కాలనీ

ప్రయివేటీకరణలో ఉన్న బొగ్గు బావులను జాతీయం చేసిందే కాంగ్రెస్ పార్టీ అని ఐఎన్‌టీయూసీ జనరల్ సెక్రెటరీ జనక్ ప్రసాద్ అన్నారు. బుధవారం 8వ కాలనీలోని ప్రెస్ భవన్‌లో ఆర్జీ-2 వైస్ ప్రెసిడెంట్ సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రామగుండం కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్‌తో కలిసి వారు పాల్గొన్నారు. పెద్దపల్లిలో జరిగిన బహిరంగ సభలో కేసీఆర్ అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. సింగరేణి బొగ్గు బ్లాకుల ప్రవేటీకరణకు బీఆర్ఎస్



మాట్లాడుతున్న మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్

ఎంపీలు ఓటు వేసి ఇక్కడికి వచ్చాక.. బీజేపి ప్రభుత్వం ప్రవేటీకరణ చేస్తోందని అనడం హాస్యాస్పదం అని మండిపడ్డారు. కోల్ ఇండియా హామీలు ఇక్కడ అమలు జరగకుండా అడ్డు కుంటుందే బీఆర్ఎస్ ప్రభుత్వం అని విమర్శించారు. లాభాల్లో ఉన్న సింగరేణిని పూర్తిగా నష్టాల బాట పట్టించింది కేసీఆర్ ప్రభుత్వ వల్ల కాదా అని ప్రశ్నించారు. ఇంకా బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే పూర్తిగా సింగరేణిని ప్రవేటు పరం చేసి తీరుతారని, వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటుతోబుద్ధి చెప్పాలని కార్మికులను కోరారు. రామగుండంలో ఈ నెల 11న జరిగే రేవంత్‌రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మారెల్లి రాజిరెడ్డి, నర్సింహారెడ్డి, ధర్మపురి, శంకర్ నాయక్, అక్బర్ అలీ, సంపత్‌రెడ్డి, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

బీఎస్పీ అభ్యర్థి నామినేషన్ దాఖలు

నవతెలంగాణ-ధర్మపురి



పత్రాలు అందజేస్తున్న విజయ్‌కుమార్

ధర్మపురి కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలంలో రిటర్నింగ్ అధికారికి (బీఎస్పీ) బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థి నక్క విజయ్ కుమార్, జిల్లా అధ్యక్షుడు కాయిత శంకర్‌తో కలిసి నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం అధ్యక్షులు కుశన పెల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బచ్చల స్వామి, ధర్మారం, గొల్లపెల్లి, పెగడపల్లి,ఎండపెల్లి,బుగ్గారం మండ లాల అధ్యక్షుడు గొడుగు అనిల్ ముదిరాజ్, కళ్లపెల్లి తిరుపతి,నక్క గంగాధర్, తడగొండ కార్తీక్, గజ్జెల స్వామి నియోజకవర్గం మైనార్టీ మహిళా అధ్యక్షురాలు షాహీనా బేగం, కొత్తూరి మనీష్ పాల్గొన్నారు.

సోషల్ మీడియా రెచ్చగొట్టే పోస్టులు పెడితే చర్యలు

- ముత్తారం ఎస్ఐ మధుసూదన్ రావు

నవతెలంగాణ-ముత్తారం:



అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సోషల్ మీడియా ఎవరైనా రాజకీయాలకు సంబంధించి రెచ్చగొట్టే పోస్టులు పెడితే చట్టపరంగా చర్యలు తప్పవని ముత్తారం ఎస్ఐ మధుసూదన్‌రావు హెచ్చరిం చారు. రాజకీయంగా కించపరిచే విధంగా పర స్పరం రెచ్చ గొట్టుకుంటూ పోస్టులు పెట్టిన గ్రూప్ సభ్యులు, అడ్మిన్లపై ఈ నెల 4,6 తారీఖున కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. సంబంధిత గ్రూపులలో పోస్టులపై తగు జాగ్రత్తలు వహించాలని, లేకపోతే చట్టపరమైన చర్యలు తీసు కుంటామని, అవసరమైతే కేసులు కూడా ఉంటాయని, అనవసరంగా పోస్టులు పెట్టి కేసుల పాలవద్దని ఆయన సూచించారు.

కొండగట్టు ఆలయం హుండీ లెక్కింపు

నవతెలంగాణ- మల్యాల



మండలంలోని ముత్యంపేటలో గల కొండగట్టు ఆలయ హుండీని బుధవారం లెక్కించారు. శ్రీ రాజరా జేశ్వర సేవా సమితి ఆధ్వర్యంలో 10 హుండీలు 33 రోజుల్లో వచ్చిన ఆదాయం రూ. 40,08,527, మిశ్రమ బంగారము 027, మిశ్రమ వెండి 2గ్రాములు రాగా విదేశీ కరెన్సీ 17 నోట్స్ వచ్చినట్లు ఆలయ కార్య నిర్వ హణాధికారి టి. వెంకటేశ్ తెలిపారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్, రిశీలకులు సుప్రవీణ్ జూనియర్ అసిస్టెంట్, ఆలయ కార్యనిర్వహణాధికారి టి. వెంకటేశ్, ఎ.ఈఓ. బుద్ది శ్రీనివాస్, సూపరింటెండెంట్లు శ్రీనివాస శర్మ, సునీల్ కుమార్, ఆలయ సిబ్బంది ఏ.ఎస్.ఐ. శ్రీనివాస్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-మెట్‌పల్లి



కండువా కప్పుతున్న కృష్ణారావు

మెట్‌పల్లి మండలంలోని కొండ్రికర్ల గ్రామ మాజీ సర్పంచ్, బిఆర్ ఎస్ నాయకుడు పుల్ల కిష్టాగౌడ్, తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ సీనియర్ నాయ కులు జువ్వాడి కృష్ణా రావు కుండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్య క్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ అల్లూరి మహేందర్ రెడ్డి, సంతోష్, లింగారెడ్డి, జెట్టి లక్ష్మణ్, ఆనంద్ పాల్గొన్నారు.

స్వచ్ఛ దివాళి శుబ్ దివాళి

నవతెలంగాణ-కోరుట్ల

పర్యావరణాన్ని విధ్వంసం చేయకుండా మట్టి పాత్రలను వాడాలని పట్టణంలోని మున్సిపల్ సంఘంలో స్వచ్ఛ్ దివాళి శుబ్ దివాళి కాంపిటేషన్ గణపతి సమాఖ్యలోని సభ్యులు తయారు చేసిన మట్టి పాత్రలతో స్టాల్ ఏర్పాటు చేశారు. స్టాల్‌ను మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్ సందర్శించి వాటిని పరిశీలించారు.

గజ్వేల్ అసెంబ్లీ బరిలో ముత్యంపేట చెరుకు రైతులు



నామినేషన్ వేసేందుకు వెళుతున్న రైతులు

నవతెలంగాణ-మల్లాపూర్

ముత్యంపేట చక్కెర కర్మాగారం ప్రారంభించే వరకు చెరుకు రైతుల పోరాటం ఆపేది లేదని చెరుకు రైతు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు మామిడి నారాయణరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పోటిగా సిద్దిపేట జిల్లా గజ్వేల్ అసెంబ్లీ ఎన్నికలలో ముత్యంపేట చక్కర కర్మాగార పరిధికి చెందిన రైతులు మామిడి నారాయణరెడ్డి, బద్దం శ్రీనివాస్ రెడ్డి, న్యావనంది లింబారెడ్డి, నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన 100 రోజులలో ముత్యంపేట చక్కెర కర్మాగారాన్ని ప్రారంబి స్తామని ఇక్కడి రైతులను కార్మికులను మోసం చేశారని ఆరోపించారు. గజ్వేల్ నియోజకవర్గంలో రైతుల పక్షాన ప్రచారం నిర్వహిస్తామని తెలిపారు.

కొప్పులకు మున్నూరు కాపుల మద్దతు

నవతెలంగాణ-ధర్మపురి

ధర్మపురి మండలం కేంద్రంలోని స్థానిక ఎస్‌హెచ్ గార్డెన్‌లో మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనం బుధవారం నిర్వహించారు. మంత్రి కొప్పుల ఈశ్వర్, జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్ హాజరయ్యారు. ధర్మపురిలో కొప్పులకు మద్దతు ఇస్తున్నట్లు మున్నూరు కాపులు ప్రకటించారమీ సమావేశంలో మండలం మున్నూరు కాపు అధ్యక్షుడు సొల్ల భీమయ్య, ధర్మపురి పట్టణ మున్నూరుకాపు వ్యవస్థాపక అధ్యక్షుడు బండి మురళి, ధర్మపురి మున్సిపల్ చైర్మన్ సంగి సత్తమ్మ, మాజీ మున్సిపల్ చైర్మన్ సంగి ఆనంద్, సంగి లక్ష్మీ నరసయ్య, ధర్మపురి పట్టణ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు వోడ్నాల మల్లేశం సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



ఏకగ్రీవ తీర్మానం చేస్తున్న మున్నూరు కాపు సంఘం సభ్యులు

కాంగ్రెస్‌తోనే బీసీలకు న్యాయం

నవతెలంగాణ-మంథని

తెలంగాణ రాష్ట్రంలో బీసీ వర్గానికి కాంగ్రెస్‌తోనే న్యాయం జరుగుతుందని మంథని మండల పరిషత్ అధ్యక్షుడు కొండ శంకర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఐలి ప్రసాద్ అన్నారు. బుధవారం మంథని ప్రెస్‌క్లబ్‌లో విలేకర్లతో మాట్లాడారు. మంగళవారం జరిన ప్రజా ఆశీర్వాదసభలో సీఎం కేసీఆర్ బీసీ వర్గానికి చెందిన బిడ్డను గెలిపించాలని అనడం హాస్యాస్పదం అన్నారు. బిఆర్ఎస్ పార్టీ బిసి సామాజిక వర్గానికి ఎంత మందికి టికెట్ ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. బిసి ముది రాజ్‌లకు బీఆర్ఎస్ ఎన్ని టికెట్లు ఇచ్చిందో చెప్పాలన్నారు. ఈ ప్రాంతంలో మేడిగడ్డ, అన్నారం ప్రాజెక్టుల వల్ల గోదావరి మానేరు పరివాహ ప్రాంతంలోని వరి పొలాలకు బ్యాక్ వాటర్ చేరి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. బీఆర్ఎస్ నాయకులు గోదావరి మానేరు ఇసుక దందాతో కోట్లు గడిస్తూ ఈ ప్రాంత రోడ్లు గుంతల మాయమై



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

పోతున్న పట్టించుకోవడం లేదన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వైస్ ఎంపీపీ స్వరూప్‌రెడ్డి, మేదర బోయిన పర్వతాలు యాదవ్,ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యం,ఎంపీటీసీ గుమ్మడి సత్యవతి రాజయ్య, బీసీసెల్ మండల అధ్యక్షుడు ఆయిల్ శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అజీమ్ ఖాన్, సీనియర్ నాయకులు మంథని లింగయ్య, పర్యవేని మోహన్, ముప్పిడి సురేష్ కడారి సతీష్ పాల్గొన్నారు.

అభివృద్ధి చేస్తా.. సహకరించండి

కోరుట్ల బిఆర్ఎస్ అభ్యర్థి సంజయ్‌కుమార్

నవతెలంగాణ-మెట్‌పల్లి

పట్టణంలోని నాయీ బ్రాహ్మణ సంఘ సభ్యుల మద్ద తను కోరుట్ల నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ కల్వ కుంట్ల సంజయ్ కుమార్ కోరారు. నియోజకవర్గం మరిం తగా అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆం తోనే సాధ్యమన్నారు.తనకు మద్దతు ప్రకటించి నియోజక వర్గ అభివృద్ధి భాగస్వామ్యం కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయీబ్రాహ్మణ సంఘ నాయకులు, పాల్గొన్నారు.



లింగంపేటలో బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ-మేడిపల్లి

భీమారం మండలం ఈదుల లింగంపేట్ గ్రామంలో గడపగడపకు బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు గ్రామ సర్పంచ్ వంగ వెంకటేశం ఆధ్వర్యంలో ప్రచారం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు లోక జలపతిరెడ్డి, గంగం ఆనంద్‌రెడ్డి, లోక రవీందర్ రెడ్డి, గంగారెడ్డి, రాజవేణి శంకర్, ముస్కు రాజరాం, కంబల మల్లేశం పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
6
జగిత్యాల-పెద్దపల్లి
గురువారం 9 నవంబర్ 2023 www.navatelangana.com

మద్యం నిల్వలపై గట్టి నిఘా పెట్టాలి

- పెద్దపల్లి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్‌ఖాన్
- మద్యం స్టాక్‌పై ఎక్సైజ్‌శాఖ అధికారులతో సమీక్ష

నవతెలంగాణ-పెద్దపల్లి

పెద్దపల్లి జిల్లాలో ఉన్న మద్యం స్టాక్‌పై నిఘా పెట్టాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్‌లో మద్యం నిల్వలపై ఎక్సైజ్ శాఖ అధికారులతో సమీక్షించారు. ఎన్నికల సమయంలో ఓటర్లను ప్రలోభాలకు గురి చేసేందుకు జిల్లాలో అధికంగా మద్యం డంప్ అయ్యే అవకాశం ఉందని, దీనిని నివారించేందుకు ఎక్సైజ్ శాఖ అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఉన్న ప్రతి మద్యం షాపులో అందుబాటులో ఉన్న స్టాక్‌పై నిఘా పెట్టాలని, గత సంవత్సరంతో పోల్చినప్పుడు మద్యం అమ్మకాలు పెరగకపోయినా, చాలా వరకు మద్యం షాపులలో స్టాక్ అధికంగా ఉందని అన్నారు. ప్రతి మద్యం షాపునకు కేటాయించిన స్టాక్ వివరాలు ప్రతి రోజూ పరిశీలించాలన్నారు. మద్యం ఎక్కడ డంప్ చేస్తున్నారో కూడా పరిశీలించాలని అన్నారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ మహిపాల్‌రెడ్డి, ఎక్సైజ్‌శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్


మాట్లాడుతున్న చల్మెడ లక్ష్మీనరసింహారావు

అభివృద్ధి జరగాలంటే బీఆర్ఎస్‌కు అవకాశం ఇవ్వండి

బీఆర్ఎస్ వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు

నవతెలంగాణ-కథలాపూర్

నియోజకవర్గంలో పూర్తి స్థాయిలో అభివృద్ధి జరగాలంటే మరోసారి బీఆర్ఎస్‌కు అవకాశం ఇవ్వాలని బీఆర్ఎస్ వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. కథలాపూర్ మండలంలోని గంభీర్‌పూర్, బొమ్మెన, దూలూరు, దుంపేట్ గ్రామాల్లో చల్మెడ ప్రచారం నిర్వహించారు. తొమ్మిదేండ్ల కాలంలో బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి పాల్గొన్నారు.

ఆదరించండి.. అభివృద్ధి చేస్తా

మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్

నవతెలంగాణ-మంథని

ఆదరించండి.. అభివృద్ధి చేస్తానని మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ అన్నారు. బుధవారం మంథని ఆర్డీవో కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజతో కలిసి ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ఆశీస్సులతో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసినట్టు చెప్పారు. మంథని నియోజకవర్గ అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యం అని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలు ఈసారి తప్పక ఆదరిస్తారని ధీమా వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ ఆశీర్వద సభను విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట జడ్పీ వైస్ చైర్‌పర్సన్ జక్కు శ్రీ హర్షిని-రాకేష్, మాజీ ఎంపీపీ మాదాడి శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎక్కేటి అనంతరెడ్డి, జడ్పీటీసీ తగరం సుమలత, నాయకులు తగరం శంకర్‌లాల్, ఆకుల కిరణ్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న పుట్టమధూకర్

నల్లగొండ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో రవిశంకర్ ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-కొడిమ్యాల

నల్లగొండ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో చొప్పదండి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సుంకే రవిశంకర్ నామినేషన్ పత్రాలతో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సతీమణి దీవెనతో కలిసి పూజలో పాల్గొన్నారు. తొలుత ప్రచారాన్ని ఇక్కడి నుండే మొదలుపెట్టారు. అదే సెంటిమెంట్‌తో నామినేషన్ పత్రాలకు ప్రత్యేక పూజలు చేసి, మండల నాయకులు, కార్యకర్తలతో కలిసి నామినేషన్ దాఖలు చేయడానికి చొప్పదండికి తరలి వెళ్లారు.


పూజలో పాల్గొన్న సుంకెరవిశంకర్

స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్‌గా గంప కరుణాకర్

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

జగిత్యాల స్పెషల్ జ్యుడీ షియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్‌గా గంప కరుణాకర్ న్యాయవాదిని నియమిస్తూ తెలం గాణ రాష్ట్ర హైకోర్టు రిజిస్ట్రార్ ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా ప్రిన్సిపాల్ అండ్ సెషన్స్ జడ్జి జి. నీలిమ, సీనియర్ సివిల్ జడ్జి కే. ప్రసాద్ వారికి నియామక పత్రం అందజేశారు. వారి నియామకం పట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.శ్రీపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, కోశాధికారి కె. చంద్ర మోహన్, న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు.

నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులు

నవతెలంగాణ-కోరుట్ల

కోరుట్ల నియోజకవర్గంలో పలు పార్టీలకు చెందిన అభ్యర్థులు బుధవారం నామినేషన్లు దాఖలు చేశారు. కాంగ్రెస్ నుంచి నర్సింగ రావు, బిఆర్ఎస్ నుంచి కల్వకుంట్ల సంజయ్, బిజెపి నుంచి అర్వింద్ కోసం కేసుల సురేందర్, మన తెలంగాణ రాష్ట్ర సమైక్య నుండి పోతు నాగరాజు, ప్రజాసేన పార్టీ నుండి ఆకుల హన్మండ్లు, ఇండిపెండెంట్‌గా కొండ చంద్ర మానిక్యం, పోతు నాగరాజులు నామినేషన్లు దాఖలు చేశారు.



నామినేషన్ పత్రాలు అందజేస్తున్న జువ్వాడి

నైపుణ్యం గల క్రీడాకారులను అందించాలి

ఇంటర్మీడియట్ నోడల్ అధికారి నారాయణ

నవతెలంగాణ - కొడిమ్యాల

నైపుణ్యం గల క్రీడాకారులను అందించాలని, ప్రతిభాలకు గురి కాకుండా క్రీడాకారులను ఎంపిక చేయాలని జిల్లా నోడల్ అధికారి నారాయణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలో ఎస్‌జీఎఫ్ అండర్-19 వాలీబాల్ టోర్నమెంట్, సెలక్షన్స్ క్రీడలు జరిగాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయిలో జరిగిన ఈ క్రీడా పోటీలకు మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లావణ్య అధ్యక్షత వహించారు. క్రీడల జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో క్రీడాకారుల ఉద్దేశించి నోడల్ ఆఫీసర్ నారాయణ మాట్లాడుతూ... నేటి క్రీడాకారులు ప్రతిభ చూపాలని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సంజీవయ్య మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం కలుగుతుందన్నారు. జగిత్యాల కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జిల్లాల నుండి వచ్చిన క్రీడాకారులకు స్వాగతం పలికి, శుభాకాంక్షలు తెలిపారు. ఎస్‌జిఎఫ్. కరీంనగర్, జగిత్యాల సెక్రటరీలు శ్రీనివాస్ బి. లక్ష్మీరాం నాయక్, వాలీబాల్ అసోసి యేషన్ సెక్రటరీలు జి. లక్ష్మణ్, కృష్ణారెడ్డి, రిటైర్డ్ హెచ్ఎం రఘు పతిరెడ్డి, పెటా ప్రెసిడెంట్ ఏ. శ్రీనివాస్, పీడీలు అనూప్‌రెడ్డి, బన్సీలాల్, వీర్లాల్, పీఈటీలు రాజబాబు, శ్రీను, రాజకుమార్, సత్య నారాయణ, మహేష్, హరీష్, రాపర్తి లక్ష్మణ్ పాల్గొన్నారు.


విద్యార్థులతో మాట్లాడుతున్న నోడల్ అధికారి నారాయణ

కాంగ్రెస్ నాయకుల జన్మదిన వేడుకలు


కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-జూలపల్లి

జూలపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొజ్జ శ్రీనివాస్ ఆధ్వర్యంలో టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి, పెద్దపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి చింతకుంట విజయ రమణ రావు జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గందు సంజీవ్, లోక జలపతి రెడ్డి,పొట్యాల శంకరయ్య,మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండి పకీర్ మహ్మద్, కాంగ్రెస్ పార్టీ రైతు సమన్వయ సంఘం మండల అధ్యక్షుడు సిరికొండ కొమురయ్య,మాజీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మానుమండ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా తిరుపతి

నవతెలంగాణ-పెగడపల్లి: కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా తడగొండ తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా అక్కెనపెల్లి నాంపల్లి, ఉపాధ్యక్షుడిగా కల్లెపెల్లి రాజు, ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా అంజి నాయక్‌ను నియమించారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో బుధవారం నియామక పత్రాలను మండల అధ్యక్షుడు బుర్ర రాములుగౌడ్ అందజేశారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఒరుగుల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు సంధిమల్లారెడ్డి, తడగొండ రాజు, సర్పంచ్ రవి పాల్గొన్నారు.

పెన్షనర్స్, రిటైర్డ్ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

జగిత్యాల జిల్లా కేంద్రంలో పెన్షనర్స్, రిటైర్డ్ ఉద్యోగులతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మే ళనంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సంజయ్‌కుమార్ పాల్గొని మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమానికి ఎంతో కృషి చేసిందన్నారు. మరోసారి అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యలు పరిష్కరిస్తామని ఆ సంఘ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్‌కి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, సహాయ అధ్యక్షుడు పుప్పాల హన్మంత్ రెడ్డి, ఉపాధ్యక్షుడు వి.ప్రకాశరావు, ఎండీ యాకోబు, ఆర్గనైజింగ్ కార్యదర్శి పి.అశోక్‌రావు, సత్యనారాయణ పాల్గొన్నారు.





ఎర్దండిలో బిఆర్ఎస్ నాయకుల ప్రచారం

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం

కోరుట్ల నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్‌కు మద్దతుగా మండలంలోని ఎర్దండి గ్రామంలో ఎంపీపీ జాజాల భీమేశ్వరితో సహ మండల బిఆర్ఎస్ నాయకులు ప్రచారం చేశారు. బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దశరథ్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నేమూరి సత్యనారాయణ, సర్పంచ్ కల్లెడ లక్ష్మణ గంగాధర్, ఉప సర్పంచ్ బట్టు శేఖర్, జాజాల జగన్ రావు, తలారి ఆనంద్, నేమూరి నరేష్, చేగొండ శ్రీను పాల్గొన్నారు.

జువ్వాడి కృష్ణారావు ప్రచారం

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం

ఇబ్రహీంపట్నం మండలంలోని వర్షకొండ, వేములకుర్తి, యామాపూర్ గ్రామాల్లో బుధవారం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేసే ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరించారు.వేములకుర్తి గ్రామంలో 20మంది యువకులు కృష్ణారావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెంకటస్వామి, నర్సక్క అందె, మారుతీ పాల్గొన్నారు.


పార్టీలోకి ఆహ్వానిస్తున్న కృష్ణారావు

కాంగ్రెస్ నాయకుల ప్రచారం



నవతెలంగాణ-యైటింక్లయిన్‌కాలనీ

రామగుండం కార్పొ రేషన్‌లోని 19వ డివిజన్ కాంగ్రెస్ ఇన్‌చార్జి రేసవేన కేశవులు, డివిజన్ అధ్య క్షుడు మల్లారెడ్డి తిరు పతిరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేశ్, దేవనపల్లి చక్రపాణి, మెతుకు అవినాష్, బండారి సునీత సాంబయ్య, రేశవేన స్వరూప తదితరులు పాల్గొన్నారు.

చివరి వరకు రామగుండం అభివృద్ధికి కృషి చేస్తా

కాంగ్రెస్ రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్


మాట్లాడుతున్న మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్

నవతెలంగాణ - గోదావరిఖని: పదవీ ఉన్న, లేకున్న నా చివరి శ్వాస వరకు రామగుండం ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని కాంగ్రెస్ రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. బుధవారం స్థానిక గణేశ్ నగర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్‌లో చేరగా వారికి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గంలోని ప్రజలను ఇంటింటికి వెళ్లి కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజాహితం కోరుకునే కాంగ్రెస్‌కు ఓటు వేసి ఒక అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు, ప్రజలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో భారీగా చేరికలు

కాంగ్రెస్ పార్టీ సంఘటిత, అసంఘటిత కార్మిక విభాగం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు పెంచాల తిరుపతి ఆధ్వర్యంలో జిడికె 2ఎ ఇంక్లైన్ ఓవర్ మైన్ కిరణ్‌తో పాటు 100మంది సింగరేణి కార్మికులు మంగళవారం సాయంత్రం రామగుండం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సమక్షంలో పార్టీలో చేరారు. పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వెంగళ బాపు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు, ఎన్టిపిసి పద్మశాలి సంఘం సెక్రటరీ అనుమ భద్రయ్య గురుస్వామి, ఎన్టిపిసి పద్మశాలి సంఘం కోశాధికారి బండి ప్రభాకర్ కాంగ్రెస్‌లో బుధవారం చేశారు.

అట్టహాసంగా సొమారపు నామినేషన్


కార్యకర్తలతో తరలివెళ్తున్న సొమారపు సత్యనారాయణ

నవతెలంగాణ-గోదావరిఖని: రామగుండం స్వతంత్ర అభ్యర్థి సొమారపు సత్యనారాయణ నామినేషన్ బుధవారం అట్టహాసంగా జరిగింది. తన అనుచరులు, అభిమానులు, ప్రజలు భారీ ఎత్తున ఆయన నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. భారీగా తరలి వచ్చిన ఆయన అభిమానులతో కలిసి ప్రధాన కూడలిలో తిరుగుతూ ప్రజలకు అభివాదం చేస్తూ నామినేషన్ వేసేందుకు ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ రామగుండం ప్రజలు తనకి ఎప్పుడూ మద్దతుగా నిలిచారని, గతంలో ఏ విధంగా అయితే నన్ను స్వతంత్ర అభ్యర్థిగా గెలిపించారో, ఈసారి కూడా తప్పకుండా తిరిగి నన్ను స్వతంత్ర అభ్యర్థిగా గెలిపిస్తారనే నమ్మకం నాకు ఉందన్నారు. తాను అధికారంలోకి వక్చాక మిగిలిపోయిన అన్ని పనులు పూర్తి చేసి రామగుండం నియోజకవర్గాన్ని తెలంగాణలోనే ఆదర్శ నియోజవర్గంగా తీర్చి దిద్దుతానని తెలిపారు.

బుధవారం 5నామినేషన్ల దాఖలు



నామినేషన్ దాఖలు చేస్తున్న సొమారపు సత్యనారాయణ

నవతెలంగాణ - గోదావరిఖని: రామగుం డం అసెంబ్లీ నియోజక వర్గంలో బుధవారం రోజు 5 నామినేషన్లు స్వీకరించిన ట్లు రామగుండం రిటర్నింగ్ అధికారి జె.అరుణశ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. రామగుండం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో న్యూ ఇండియా పార్టీ తరుపున వేముల అశోక్ రెండవ నామినేషన్ సెట్, స్వతంత్ర అభ్యర్థి లింగాల శంకర్, స్వతంత్ర అభ్యర్థిగా సొమారపు సత్యనారాయణ, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తరుపున మంచికట్ల దయాకర్ రెండు నామినేషన్‌లు దాఖలు చేయగా మొత్తంగా ఈ రోజు 5 నామినేషన్‌లు స్వీకరించినట్టు పేర్కొన్నారు.

కోరుకంటికి మద్దతుగా పాదయాత్ర


పాదయాత్ర నిర్వహిస్తున్న విద్యార్థి, యువజన నాయకులు

నవతెలంగాణ - గోదావరిఖని: తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్ హ్యాట్రిక్ సీఎంగా గెలవాలని, అదేవిధంగా రామగుండంలో బిఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్ మరోమారు ఎమ్మెల్యేగా గెలవాలని బీఆర్ఎస్ అనుబంధ విద్యార్థి, యువజన సంఘాల నాయకులు పాదయాత్రకు శ్రీకారం చుట్టారు. స్థానిక ఎఫ్‌సిఐ క్రాస్ రోడ్డు నుంచి బయలు దేరిన ఈ పాదయాత్రను నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జీ, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, నగర మేయర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ అభిషేక్ రావు, విజయమ్మ ఫౌండేషన్ అధ్యక్షుడు కోరుకంటి మణిదీప్‌లు జెండా ఊపి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్నికల ఇంచార్జీ నారదాసు లక్ష్మణరావు మాట్లాడుతూ ఆది వరహాస్వామి ఆశీస్సులతో మరోమారు సీఎం కేసీఆర్ కావడంతో పాటు ఇక్కడ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు.

ఈవీఎం పరికరాలపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న అధికారులు

నవతెలంగాణ - గోదావరిఖని: ఈవిఎం యంత్రాల పరికరాలపై అధికారుల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని రామగుండం రిటర్నింగ్ అధికారి జె.అరుణశ్రీ అన్నారు. బుధవారం ఎన్టీపీసీ మిలీనియం హాల్‌లో రామగుండం నియోజకవర్గంలోని సెక్టర్ ఆఫీసర్స్, బూత్ లెవెల్ ఆఫీసర్స్‌కి ఈవీఎం పరికరాలు, పోస్టల్ బాలెట్,12డి విధానాలకు సంబంధించి నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో రామగుండం రిటర్నింగ్ అధికారి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఈవీఎం పరికరాల నూడిల్ ఆఫీసర్ రామ్మోహన్ రావు, పోస్టల్ బ్యాలెట్, 12డి విధానం నోడల్ అధికారి పాలకుర్తి తహసిల్దార్ జ్యోతి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరికలు


పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంథని ఎమ్మెల్యే అభ్యర్థిదుద్దిళ్ళ శ్రీధర్ బాబు

నవతెలంగాణ - ముత్తారం: ముత్తారం మైదంబండ గ్రామం నుంచి బీఆర్ఎస్ వార్డు సభ్యులు రేకుంట్ల దివ్య రాణి, బిఆర్ఎస్ గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు రాజు, నాయకులు ఎర్రం సతీష్, పందుల ప్రసాద్ కాంగ్రెస్‌లో చేరారు. బుధవారం ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బియ్యని శివకుమార్ ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య, మైదంబండ గ్రామశాఖ అధ్యక్షులు బూడిద శ్రీనివాస్, బీసీ సెల్ అధ్యక్షులు ఎర్రం సంతోష్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గసిగంటి సాగర్, బియ్యాని ఎల్లం, బియ్యాన్ని రాజబాబు, కలవేన శంకర్, బియ్యని రాజేందర్ తదితరులున్నారు. అదేవిధంగా ముత్తారం మండలం పూసాల సంఘం అధ్యక్షుడు ముదురుకోళ్ల నగేష్, మధురకవి శ్రీనివాస్, తాడూరి శ్రీధర్,మధురకవి విష్ణు,కొండ రాకేష్‌లకు మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబుసమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ముత్తారం సర్పంచ్ తూటి రజిత-రఫీఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

బీఆర్ఎస్‌లోకి జిమ్మిబాబు

నవతెలంగాణ - గోదావరిఖని: వైఎస్సార్ టిపి రామగుండం నియోజక వర్గ ఇన్‌ఛార్జి జిమ్మిబాబు బిఆర్ఎస్‌లో చేరారు. ఈ మేరకు బుధవారం హైదరాబాద్ ప్రగతి భవన్‌లో రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటి, పురపాలక శాఖ మంత్రి , బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ సమక్షంలో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు జరగాలి

రామగుండం రిటర్నింగ్ అధికారి అరుణ శ్రీ


మాట్లాడుతున్న రామగుండం ఆర్ఓ అరుణశ్రీ

నవతెలంగాణ-గోదావరిఖని: రామగుండం నియోజకవర్గ పరిధిలోని రిటర్నింగ్ ఆఫీసర్ ఆర్ఓ అరుణశ్రీ ఆధ్వర్యంలో నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం ఎన్నికల నిర్వహణ జరిగెల పోలింగ్ స్టేషన్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మౌలిక వసతులు పై తగిన సూచనలు గురించి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. పోలింగ్ స్టేషన్‌ల సంఖ్య, నూతన పోలింగ్ స్టేషన్ల వివరాలు తెలిపారు. సోషల్ మీడియా పోస్టులు కంప్లైంట్స్‌పై రామగుండం నియోజకవర్గం టోల్ ఫ్రీ నెంబర్ 1800425 6521, కంట్రోల్ రూమ్ వివరాలు తెలిపారు.

స్టేట్ ఛాంపియన్షిప్‌లో ఆర్ఎఫ్‌సిఎల్ టౌన్ షిప్ విద్యార్థుల ప్రతిభ


ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందిస్తున్న అధికారులు

నవతెలంగాణ - గోదావరిఖని టౌన్: గోదావరిఖని తిలక్ నగర్‌లోని విశ్వం ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన 4త్ స్టేట్ ఛాంపియన్షిప్ 2023 టైగర్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన టోర్నమెంట్లో గోదావరిఖని విద్యార్థులు ఓవరాల్ ఛాంపియన్షిప్ సాధించారు. ఈ టోర్నమెంట్‌లో ముఖ్య అతిథులుగా షోతో ఖాన్ స్టేట్ చీఫ్ చంద్రశేఖర్, బీఆర్ఎస్ నాయకుడు జేవి రాజు పాల్గొన్నారు. ఈ టోర్నమెంట్‌కు కరీంనగర్, వరంగల్, పరకాల, మంచిర్యాల, బెల్లంపల్లి, కాగజ్ నగర్, జగిత్యాల, సిరిసిల్ల, పెద్దపల్లి, హైదరాబాద్‌ల నుంచి 352 మంది పాల్గొనగా కటాస్, కుముటి విభాగాలలో పోటీపడ్డారు. ఈ విభాగాలలో ఆర్ఎఫ్‌సిఎల్ టౌన్ షిప్‌కు చెందిన జపాన్ శిటార్యు కరాటే స్కూలు విద్యార్థిని విద్యార్థులు బంగారు, వెండి, కాంస్య పతకాలు సాధించారు. సాధించిన వారిలో శ్రీజ, ఆహిల్, శ్రీవాసు, శిరీష ఉన్నారు. ఈ పతకాలు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను, కరాటే కోచ్ శ్రీనివాస్‌ను, స్కూల్ స్టేట్ ప్రెసిడెంట్ రమేష్, ఇన్‌స్ట్రక్టర్స్ శ్రీనివాస్, శ్రావణ్ కుమార్, నిదిష్ కుమార్, రోహిత్ కుమార్, నివేదన రెడ్డి, శివ కైలాస్ రెడ్డి, సంజన, అభిజ్ఞ, శుభశ్రీ, మేఘన అభినందించారు.

ఎన్ఎస్‌యూఐ జిల్లా జనరల్ సెక్రటరీగా చేనవేన సాయి కుమార్



నవతెలంగాణ - ముత్తారం: ఎన్ఎస్‌యఐ జిల్లా జనరల్ సెక్రటరీగా ముత్తారం మండలం హరి పురం గ్రామానికి చెందిన చేనవేన సాయి కుమార్ నియమితులయ్యారు. ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ నర్సింగ రావు బుధవారం ఆయనకు నియామకపు ఉత్తర్వులను అందజేశారు. తన నియామకానికి సహకరించిన మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు, నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ నర్సింగ రావుకు చేనవేన సాయికుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

ఓటు హక్కుపై అవగాహన సదస్సు

నవతెలంగాణ - గోదావరిఖని: నియోజకవర్గ పరిధిలో స్వీప్ (సిస్టమేటిక్ వోటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోల్ పార్టిసిపేషన్) ఆధ్వర్యంలో ఓటరు అవగాహన సదస్సు నిర్వహించారు. నోడల్ ఆఫీసర్ స్వరూప రాణి పాల్గొని మాట్లాడారు. ఓటు ప్రాధాన్యత గురించి కళాకారులు తమ గేయ రచన,ఆట,పాటలతో ప్రజలను చైతన్య పరిచారు.

కాంగ్రెస్ మైనారిటీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఇబ్రహీం


నియామకపు ఉత్తర్వులు అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు

నవతెలంగాణ - గోదావరిఖని టౌన్: కాంగ్రెస్ మైనారిటీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పాలకుర్తి మండలం రజ్వి కాలనీ కి చెందిన మైనారిటీ నాయకులు మొహమ్మద్ ఇబ్రహీం నియామకం అయ్యారు. ఏఐసీసీ కార్యదర్శి, మాజీ మంత్రి, మంథని శాసనసభ్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, డీసీసీ ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ చైర్మన్ షేక్ అక్బర్ అలీ ఈ మేరకు బుధవారం మొహమ్మద్ ఇబ్రహీంకు నియామకపు ఉత్తర్వులను అందజేశారు. తన నియామకానికి కృషి చేసిన మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు, డీసీసీ అధ్యక్షులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్‌కు, డీసీసీ ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్యకు, మైనారిటీ డిపార్ట్ చైర్మన్ షేక్ అక్బర్ అలీ ఈ సందర్భంగా మొహమ్మద్ ఇబ్రహీం కృతజ్ఞతలు తెలిపారు.

టీపీసీసీ ప్రచార కమిటీ వైస్ చైర్మన్‌గా పెద్దెల్లి ప్రకాష్



నవతెలంగాణ - గోదావరిఖని టౌన్: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రచార కమిటీ సహా చైర్మెన్‌గా గోదావరిఖనికి చెందిన పెద్దెల్లి ప్రకాష్ నియమితులయ్యారు. హైదరాబాద్ గాంధీ భవన్‌లో పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ బి.మహేష్ కుమార్ గౌడ్ బుధవారం పెద్దెల్లి ప్రకాష్‌కు నియామకపు ఉత్తర్వులను అందజేశారు. తెలంగాణలో త్వరలో ఏఐసీసీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు పర్యటించనున్న తరుణంలో రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ బలోపేతానికి, రాష్ట్ర వ్యాప్తంగా పెద్దెల్లి ప్రకాష్ పని చేయాలని సూచించారు. కాగా తన నియామకానికి కృషి చేసిన మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌కు, సీనియర్ కాంగ్రెస్ నాయకులకు పెద్దెల్లి ప్రకాష్ కృతజ్ఞతలు తెలిపారు.

మద్యం పట్టివేత


వివరాలను వెల్లడిస్తున్న రామగుండం ఎక్సైజ్ సిఐ

నవతెలంగాణ - గోదావరిఖని టౌన్: రామగుండం నుండి మల్యాలపల్లి వెళ్లే దారిలో అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని రామగుండం ఎక్సైజ్ పోలీసులు బుధవారం పట్టుకున్నారు. 55బాటిళ్ల మద్యాన్ని, రవాణాకు వాడిన ఆటో టిఎస్02యు1073ని సీజ్ చేసి, నిందితుడు నాయిని సతీష్‌ను అరెస్టు చేసినట్లు రామగుండం ఎక్సైజ్ సిఐ సుంకరి రమేష్ తెలిపారు. సీజ్ చేసిన మద్యం విలువ సుమారు రూ.8వేలు, ఆటో విలువ రూ.లక్ష ఉంటుందని చెప్పారు. ఈ మద్యాన్ని తాను రామగుండంలోని గుర్తు తెలియని వ్యక్తుల వద్ద కొని మల్యాలపల్లిలోని తన ఇంటిలో అమ్మేందుకు తరలిస్తున్నానని నిందితుడు నాయిని సతీష్ చెప్పినట్లు తెలిపారు. అనుమతి లేకుండా మద్యాన్ని రవాణా చేయడం, అమ్మడం చట్టరీత్యా నేరం కాబట్టి నాయిని సతీష్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు ఎక్సైజ్ సీఐ సుంకరి రమేష్ తెలియజేశారు. పట్టుకున్న వారిలో ఎస్సై శారద, సిబ్బంది ఖదీర్, ప్రసాద్, రాజు కుమార్ తదితరులున్నారు.

నాణ్యమైన విద్యను అందించడమే 'శ్రీ చైతన్య' లక్ష్యం
విద్యాసంస్థల చైర్మన్ ముద్దసాని రమేష్‌రెడ్డి



మాట్లాడుతున్న రమేష్‌రెడ్డి



హాజరైన విద్యార్థులు, తల్లిదండ్రులు

నవతెలంగాణ - తిమ్మాపూర్

నాణ్యమైన విద్యను అందించడమే శ్రీ చైతన్య విద్యాసంస్థల లక్ష్యమని విద్యాసంస్థల చైర్మన్ ముద్దసాని రమేష్‌రెడ్డి అన్నారు. మండలంలోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఎంబీఏ, ఎంసీఏ కోర్సులలో ప్రవేశం పొందిన విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలకు రావాలని, వారిపట్ల తల్లిదండ్రులకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. కళాశాల స్థాపించనప్పటి నుండి నాణ్యతతో కూడిన విద్య అందించడం వలన విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణులు అవ్వడమే కాకుండా 100శాతంఉద్యోగ అవకాశాలు కూడా పొందుతున్నారు అని అన్నారు. చివరగా ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ ఆర్.హరీష్, ఎంసీఏ విభాగాధిపతి పి.మురళి మాట్లాడారు. కార్యక్రమంలో కళాశాల పాలనాధికారి పారువెల్ల రామారావు, మీడియా ఇంచార్జ్ గొంటి రమేష్, విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవి శంకర్ నామినేషన్



నవతెలంగాణ - చొప్పదండి

బీఆర్ఎస్ చొప్పదండి ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్ బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. ఎన్టీఆర్ చౌరస్తా నుండి భారీ జన సందోహంతో డప్పు చప్పులతో ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఎన్నికల కార్యాలయంలో చొప్పదండి నియోజకవర్గ ఎన్నికల అధికారి అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయికి నామినేషన్ పత్రాలను అందజేశారు. ఆయన వెంట ప్రణాళిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, డీసీఎంఎస్ ముదుగంటి సురేందర్‌రెడ్డి, రామడుగు సింగిల్ విండోచైర్మన్ వీర్ల వెంకటేశ్వరరావు ఉన్నారు.

ప్రజా మద్దతుతో డబుల్ హ్యాట్రిక్ ఖాయం..

- న్యాయం, సత్యమే ఎప్పటికీ గెలిచేది
- హైకోర్టు తీర్పుతో కడిగిన ముత్యంలా బయటకు వచ్చాను
- నామినేషన్ వేసిన మంత్రి గంగుల కమలాకర్





తెలంగాణచౌక్‌లో మాట్లాడుతన్న గంగుల కమలాకర్

నవతెలంగాణ - కరీంనగర్

రాబోయే ఎన్నికల్లోను సీఎం కేసీఆర్ సంక్షేమ అభివృద్ధి పథకాలే బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తాయని, ప్రజామద్దతుతో కరీంనగర్‌లో ప్రజాప్రతినిధిగా డబుల్ హ్యాట్రిక్ విజయం ఖాయమని మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. బుధవారం నామినేషన్ దాఖలు చేయడానికి ముందుగా స్థానిక హనుమాన్, యజ్ఞ వరాహస్వామి దేవస్థానంలో కుటుంబ సభ్యులతో కలిసి పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడ నుండి కలెక్టరేట్‌కు వచ్చి కరీంనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత ఎన్నికల్లో కరీంనగర్ ప్రజల ఆశీర్వాదంతో గెలిచిన తనపై ప్రతిపక్షాలు చేసిన కుట్రలు వీగిపోయాయని, ప్రజల ఆశీర్వాదంతో నామినేషన్ వేసిన రోజే హైకోర్టు తీర్పు రావడం ఆ దేవుడు సైతం తనకు అండగా ఉన్నాడని భావిస్తున్నానని అన్నారు. ఎన్నికల వ్యయం పెరిగిందని పొన్నం ప్రభాకర్ వేసిన కేసును నేడు హైకోర్టు కొట్టి వేసిందని, గతంలో బండి సంజయ్ వేసిన కేసులోనూ హైకోర్టు అతనికి జరిమానా విధించిన విషయం విదితమే అన్నారు. న్యాయమే దిక్సూచిగా ప్రజాసేవ కోసం పనిచేస్తున్న తనను కరీంనగర్ ప్రజలు ఇప్పటికే వరుసగా ఐదుసార్లు గెలిపించారని, కౌన్సిలర్‌గా, కార్పోరేటర్‌గా, మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలవడం వెనక ప్రజలతో తనకున్న సాన్నిహిత్యమే కారణమన్నారు. కార్యక్రమంలో మేయర్ యాదగిరి సునీల్‌రావు, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, కొత్త జయపాల్‌రెడ్డి, మెతుకు సత్యం, కంసాల శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

మీ బిడ్డగా శబాష్ అనిపించుకునేలా పని చేశా

తన జీవించినంత కాలం కరీంనగర్ ప్రజల కోసం రక్తందారపోసి పనిచేస్తానని మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. బుధవారం నామినేషన్ వేసిన అనంతరం ర్యాలీగా తెలంగాణచౌక్ వచ్చి మాట్లాడారు. రాష్ట్రం రాక ముందు కరీంనగర్ అంటే చులకన భావం ఉండేదన్నారు. పచ్చని తెలంగాణ లో చిచ్చు పెట్టాలని మళ్ళీ ఆంధ్ర నాయకులు ఏకం అవుతున్నారని ఆరోపించారు. కేసీఆర్‌ను ఓడించి హైదరాబాద్ సంపదను దోచుకెళ్లాలని చూస్తున్నారని అన్నారు. విలువైన ఓటు వృథా చేస్తే కరీంనగర్ అభివృద్ధి 50ఏండ్లు వెనక్కి పోతుందన్నారు. మీ కళ్ళ ముందు పెరిగిన బిడ్డను..పదవులు ఎన్ని వచ్చినా మారలేదు.. ఎప్పటికీ మారను అన్నారు.

గర్భాధారణపై అవగాహన కల్పించాలి

కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

నవతెలంగాణ-కరీంనగర్

గర్భధారణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సంతానోత్పత్తి సమస్యలను అర్థం చేసుకోవడంపై తల్లిదండ్రుల్లో అవగాహన కల్పించాలని కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాతా శిశు కేంద్రంలోని ఓపి రిజిస్ట్రేషన్ నుంచి మొదలు కొని రెండో అంతస్తులోని చిన్నపిల్లలకు అందిస్తున్న ఫిజియోథెరపి కేంద్రం వరకు ప్రతి విభాగాన్ని పరిశీలించి అక్కడ వారికి అందిస్తున్న వైద్య సేవలను గురించి తెలుసుకున్నారు. అంతకుముందు ఓపి రిజిస్ట్రేషన్, నిర్వహిస్తున్న రిజిష్టర్లను, స్కానింగ్, నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు, ఓపి లను పరిశీలించారు. జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి మాతాశిశు కేంద్రాలకు గర్భిణీలను తీసుకువచ్చే ముందు ఆయా పిహెచ్‌సీ డాక్టర్ల రిఫరెన్స్‌ను కూడా నమోదు చేయాలని, తద్వారా కేసు వివరాలను త్వరగా తెలుసుకునే అవకాశాలు ఎక్కువగా ఉంటాయనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. జిల్లాలో ఎక్కడ లింగ నిర్ధారణ జరగకుండా కట్టుదిట్టంగా వ్యవహరించాలని, ఎవరైనా లింగ నిర్ధారణకు పాల్పడినట్లు దృష్టికి వచ్చినట్లయితే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి లలితాదేవి, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వీరరెడ్డి, డీసీహెచ్ క్రిష్ణ ప్రసాద్, ఆర్ఎంఓ జ్యోతి, ఆస్పత్రి డాక్టర్ అలీం తదితరులు పాల్గొన్నారు.

నేతల పార్టీ ఫిరాయింపుపై అంతు చిక్కని ఆంతర్యం.!

- కాంగ్రెస్ పార్టీలో జెడ్పీటీసీ సహా పలువురు సర్పంచులు, మాజీ సర్పంచుల చేరిక
- గంగాధర బీఆర్ఎస్‌లో కలకలం



బీఆర్ఎస్‌ను వీడి హస్తం గూటికి చేరిన గంగాధర నాయకులు



జెడ్పీటీసీ అనురాధకు కండువ కప్పుతున్న టీపీసీసీ చీఫ్

నవతెలంగాణ - గంగాధర

నిన్నమొన్నటి వరకు బీఆర్ఎస్‌లో కొనసాగిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు ఆ పార్టీని వీడి హస్తం గూటికి చేరారు. ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ వెన్నంటే ఉంటూ ప్రచారం చేపట్టిన ప్రజాప్రతినిధులు, నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరిన తీరు, చోటుచేసుకున్న పరిణామాలు గంగాధర మండలంలో కలకలం సృష్టిస్తున్నాయి. గులాబీ గూటిని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరడానికి గల కారణాలు ఏవైనా ఒకేరోజు పదుల సంఖ్యలో పార్టీని ఫిరాయించిన తీరు మండలంలో హాట్ టాపిక్‌గా మారింది. గంగాధర మండలానికి చెందిన జెడ్పీటీసీ పుల్కం అనురాధ, ఆమె భర్త, కొండగట్టు ఆలయ కమిటి మెంబర్ పుల్కం నర్సయ్య, ముప్పిడిపల్లి సర్పంచ్ పబ్బతి మల్లవ్వరాజిరెడ్డి, కోట్ల నర్సింహులపల్లి తోట కవితమల్లారెడ్డి , చర్లపల్లి (ఆర్) సర్పంచ్ పుల్కం స్వరూపరాణి, ఆమె భర్త, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పుల్కం గంగయ్య, సింగిల్‌విండో ఉపాధ్యక్షుడు వేముల భాస్కర్, డైరెక్టర్లు బెజ్జంకి కళ్యాణ్, జారతి జామునసత్తయ్య బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరారు. అదే విధంగా గంగాధర మాజీ ఎంపీపీలు గంగాధర శంకర్, సత్తు కనుకయ్య, మాజీ సర్పంచులు కర్ర విద్యాసాగర్‌రెడ్డి, గడ్డం అంజయ్య, చిన్న ఆచంపల్లి ఉప సర్పంచ్ బాబు, మాజీ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుజ్జుల బాపురెడ్డి, మాజీ సింగిల్‌విండో చైర్మన్ గంగాధర కనకయ్య అదే బాట పట్టి హస్తం గూటికి చేరారు. వీరితో పాటు గంగాధర మండల బీఆర్ఎస్ నాయకులు మల్లేశం, మల్లారెడ్డి, పెంచాల చందు, చిల్వేరి గంగయ్య, తిరుపతి అంజి, కిషోర్, శ్రీనుతోపాటు వంద మందికి పైగా హస్తం గూటి చేరారు. వీరికి చొప్పదండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌లో కండువాలు కప్పి పార్టీలో చేర్చుకున్నారు.

అంతుచిక్కని నేతల ఆంతర్యం..

బీఆర్ఎస్‌లో చురుకైన పాత్ర పోషించిన జెడ్పీటీసీ పుల్కం అనురాధనర్సయ్యతో పాటు సర్పంచులు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు ఆ పార్టీని వీడి హస్తం గూటికి చేరడంలో ఆంతర్యం ఏమిటో అంతుచిక్కని ప్రశ్నగానే మిగిలింది. మండలంలో ఒక్కొక్కరుగా కాకుండా ఒకేసారి పదుల సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ గూటికి చేరిన తీరు ఇరు పార్టీ శ్రేణుల్లో చర్చానీయాంశంగా మారింది. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ నామినేషన్ వేసే రోజే ఆ పార్టీని వీడి హస్తం గూటికి చేయడం పార్టీ వర్గాల్లో పెద్ద చర్చే కొనసాగుతుంది. ఎమ్మెల్యేకు నమ్మిన వ్యక్తులుగా, నాయకులు కొందరు పార్టీ ఫిరాయించడానికి కారణాలేంటో తెలియని అయోమయం పార్టీ శ్రేణుల్లో నెలకొంది. తనపై అలకబూనినట్టు అందిన సమాచారం మేరకు ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ప్రస్తుతం పార్టీ ఫిరాయించిన నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ సర్పంచులను ఇటీవల స్వయంగా కలిసి తనతో కలిసి రావాలని కోరినట్టు సమాచారం. దీంతో నిన్న, మొన్నటి వరకు ప్రచారంలో ఎమ్మెల్యేతో తిరుగుతూ కలిసి వచ్చిన నాయకులు నేడు పార్టీ ఫిరాయించడం వెనుక గల బలమైన కారణం ఏంటనే చర్చ కొనసాగుతుంటే, బీఆర్ఎస్ పార్టీ వర్గాల్లో ఈ చేరికలు కలకలం రేపుతుంది. ఈ చేరికల వల్ల బీఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్‌కు ఈ ఎన్నికల్లో నష్టం వాటిల్లే అవకాశాలు లేకపోలేదని పార్టీ శ్రేణులు, ప్రజల్లో చర్చ కొనసాగుతోంది.

బీసీ జనాభా లెక్కలు తేల్చలేని బీజేపీ బీసీని సీఎం చేస్తామనడం హాస్యాస్పదం
సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి



మాట్లాడుతున్న చాడ వెంకటరెడ్డి

నవతెలంగాణ - కరీంనగర్

దేశ ప్రధాని నరేంద్ర మోడీ రెండు పర్యాయాలు దేశాన్ని పరిపాలిస్తున్నా ఎందుకు బీసీల జనాభా లెక్కలు తేల్చడం లేదని, తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే బీసీ అభ్యర్థిని ముఖ్యమంత్రి చేస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడలు చాడ వెంకటరెడ్డి అన్నారు. బుధవారం కరీంనగర్‌లోని బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో సీపీఐ కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, జగిత్యాల జిల్లాల కార్యదర్శులు మర్రి వెంకటస్వామి, గుంటి వేణు, తాండ్ర సదానందం, వెన్న సురేష్‌తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో ప్రజాస్వామ్య పరిపాలన కొనసాగడం లేదని, రెండు దఫాలుగా కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యి ఎన్నో హామీలు అమలు చేయలేదన్నారు. సమావేశంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పోనగంటి కేదారి, నాయకులు సృజన్ కుమార్, కసిరెడ్డి సురేందర్‌రెడ్డి, బోయిని అశోక్, గూడెం లక్ష్మీ, కసిరెడ్డి మణికంఠరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి కొనసాగుతున్న చేరికలు

నవతెలంగాణ-వేములవాడ



కండువా కప్పి ఆహ్వానించిన ఆది శ్రీనివాస్

వేములవాడ రూరల్ మండలం మర్రిపెల్లి గ్రామానికి చెందిన బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు అది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్, బీజేపీ పార్టీల వల్ల విసుగు చెంది ఆ పార్టీకి రాజీనామా చేశామని అన్నారు. వేములవాడ నియోజకవర్గ ప్రజలు ఒక్కసారి ఆలోచించి మన బీసీ బిడ్డా అయిన అది శ్రీనివాస్‌కి ఓటు వేసి గెలిపించాలని అన్నారు. వేములవాడ ఎమ్మెల్యేగా అది శ్రీనివాస్‌ని గెలిపించుకొని వేములవాడను అభివృద్ధి పథంలో నడిపిస్తాం అన్నారు.

దొరల రాజ్యం పోవాలి.. బహుజన రాజ్యం రావాలి

- బీఎస్పీ నియోజకవర్గ ఎన్నికల కన్వీనర్ చాకలి రమేశ్

నవతెలంగాణ-వీర్నపల్లి



సమావేశంలో మాట్లాడుతున్న చాకలి రమేశ్

దొరల రాజ్యం పోవాలి.. బహుజన రాజ్యం రావాలని బీఎస్పీ సిరిసిల్ల నియోజకవర్గ ఎన్నికల కన్వీనర్ చాకలి రమేశ్ అన్నారు. వీర్నపల్లి మండలంలో పలు గ్రామాల్లో బీఎస్పీ నాయకులు ఎన్నికల ప్రచారంలో పాల్గొని తెలంగాణాలో బీసీలకు చట్టసభల్లో వారి వాటా ప్రకారం 60-70 సీట్లు కేటాయించిన ఘనత బీఎస్పీకే దక్కుతుందన్నారు. బహుజన సమాజ్ పార్టీని అధికారంలోకి తేవాలన్నారు. రానున్న ఎన్నికల్లో బీఎస్పీ అభ్యర్థి న్యాయవాది పిట్టల భూమేష్ ముది రాజ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి ఇసంపల్లి కొమురయ్య, యేసు దాసు, జినుక శ్రీకాంత్, వేముల రాజేష్, జ్యోతిబాబు, గౌతమ్ పాల్గొన్నారు.

విద్యుత్ వినియోగదారులతో మర్యాదగా ప్రవర్తించండి

- జిల్లా విద్యుత్ ఎస్ఈ సత్యనారాయణ.



శిక్షణలో మాట్లాడుతున్న ఎస్ఈ సత్యనారాయణ

నవతెలంగాణ-మెట్‌పల్లి: విద్యుత్ వినియోగదారులతో సిబ్బంది మర్యాదగా ప్రవర్తించాలని ఎస్ఈ సత్య నారాయణ అన్నారు. బుధవారం మెట్‌పల్లిలో టీఎస్ఎన్‌పీడీఎల్, మెట్ పల్లి సబ్ డివిజన్, మల్లాపూర్ సబ్ డివిజన్ పరిధిలో పనిచేస్తున్న విద్యుత్ సిబ్బంది అంతర్గత సమర్థత, విద్యుత్ సంస్థ అభివృద్ధిపై శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. వినియోగదారులతో మర్యాదగా ప్రవర్తిస్తూ, వారి సమస్యల ను తక్షణమే పరిష్కరించాలన్నారు. వినియోగదారులు కూడా విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహనా కల్పించాలన్నారు. 33కేవీ, 11కే వీలైన్‌ల నిర్వహణ తరుచుగా చేస్తూ విద్యుత్ సరఫరలో అంతరాయం లేకుండా చూడాలని, 100శాతం బిల్లులు వసూలు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్ఏవో తిరుపతయ్య, మెట్‌పల్లి డీఈ తిరుపతి,డిఈ టెక్నికల్ గంగారాం, డీఈ, ఎంఆర్టీ రవీందర్, ఏవో లక్ష్మణ్, ఎడీఈ మనోహర్, నగేష్‌కుమార్, ఏఈలు, ఏఏఓలు, సబ్ ఇంజనీర్లు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటింటా కాంగ్రెస్ ప్రచారం

నవతెలంగాణ-కథలాపూర్: కథలాపూర్ మండలంలోని ఉత్పెల్లి, పెగర్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆదిశ్రీనివాస్ ఇంటింటా ప్రచారం చేశారు. గ్రామంలోని 50 మందితో పాటు ఎంపీటీసీ బాదినేని రమేష్, పెగ్గేఎలా మాజీ సర్పంచి బాబ్రాన్న, సింగిల్విందో డైరెక్టర్ గణేష్, పల్లేపు గంగారాం కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

కాంగ్రెస్ నాయకుల ఇంటింటికీ ప్రచారం

నవతెలంగాణ-ఎండపల్లి: మండలంలోని రాజారాంపల్లి, పాతగూడూర్ గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు ఎండపల్లి ఎంపీటీసీ ఎండి బషీర్ ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరించారు.

వల్లంపట్లలో రికార్డుల తనిఖీ

నవతెలంగాణ-ఇల్లంతకుంట:



తనిఖీకి వచ్చిన అధికారులు

మండలములోని వల్లంపట్ల గ్రామంలో పౌర హక్కుల సంస్థ ఆధ్వర్యములో గ్రామ పంచాయతీ లో బుధవారం రికార్డులను తనిఖీ చేశారు. గతంలో వార్డు సభ్యుల ఫిర్యాదు మేరకు బుధవారం తనిఖీలు చేపట్టారు. గ్రామీణ ప్రాంతాల్లో అవినీతి పెరుగుతుందని వారు సూచించారు.

సిరిసిల్లలో లగిశెట్టి నామినేషన్ దాఖలు

- మద్దతుగా పద్మశాలిల భారీ ర్యాలీ

నవతెలంగాణ-సిరిసిల్లటౌన్



భారీ ర్యాలీతో బయలుదేరిన లగిశెట్టి శ్రీనివాస్

సిరిసిల్ల అసెంబ్లీ స్థానానికి పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిరిసిల్ల మాజీ వైస్ చైర్మన్ లగిశెట్టి శ్రీనివాస్ స్వతంత్ర అభ్యర్థిగా బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. పద్మశాలి సామాజిక వర్గం నుండి దాదాపు 6, మంది పైచిలుకు జనాభాతో పట్టణంలోని బీవైనగర్ నుంచి ర్యాలీ ప్రారంభించారు.

సీనియర్ సివిల్ కోర్టు ఏపీపీగా అంజయ్య బాధ్యతల స్వీకరణ



నవతెలంగాణ-సిరిసిల్ల: సిరిసిల్లలోని సీనియర్ సివిల్ కోర్టు ఏపీపీగా గంత అంజయ్య బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ముస్తాబాద్ మండలం కొండాపూర్‌కు చెందిన అంజయ్య కాకతీయ యూనివర్సిటీ లా కాలేజీలో ఎల్ఎల్‌బీ పూర్తి చేసి 2003 నుంచి సిరిసిల్లలో న్యాయవాదిగా ప్రాక్టీసు చేస్తున్నారు. గతంలో కూడా ఏజీపీగా, ఇన్‌చార్జి ఏపీపీగా కూడా బాధ్యతలను నిర్వర్తించారు. బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కోడి లక్ష్మణ్ సజ్జనం అనిల్, సీనియర్ న్యాయవాదులు ఉమాశంకర్, మోహన్‌కుమార్, ఎస్ వసంతం భాస్కర్‌రెడ్డి, కోడం సత్యనారాయణ, నర్సింగ్‌రావు, సురభి సత్యనారాయణరావు, సబ్బని రవీందర్, కోడం సురేష్, జి.భాస్కర్, ధర్మేందర్, రవీందర్‌రావు, మహేష్ గౌడ్, న్యాయవాదులు అభినందించారు.

కమలన్నీ వీడి కారెక్కిన కౌన్సిలర్

- గడ్డమీది లావణ్య-శ్రీనివాస్

నవతెలంగాణ-వేములవాడ



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న లక్ష్మీనరసింహారావు

ఎన్నికలు సమీపిస్తున్న వేళా వేములవాడలో భారతీయ జనతా పార్టీకి దెబ్బమీద దెబ్బ తగులుతుంది. మంగళవారం బీజేపీ కౌన్సిలర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ముప్పిడి సునంద-శ్రీనివాస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరగా, బుధవారం వేములవాడ మున్సిపల్ విలీన గ్రామమైన కోనాయపల్లి 13వ వార్డు బీజేపీ కౌన్సిలర్ గడ్డమీది లావణ్య-శ్రీనివాస్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహారావు సమక్షంలో పార్టీలో చేరారు. వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం ఆర్అండ్ఆర్ కాలనీకి చెందిన మహిళలు, యువకులు సుమారు 100మంది బుధవారం బీఆర్ఎస్‌లో ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహారావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో. కౌన్సిలర్ ముప్పిడి సునంద-శ్రీనివాస్, సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్‌రెడ్డి, గజానంద రావు, రాజేశం, గోపు బాలరాజు, రాజు సర్పంచ్ ఊరడి రామ్ రెడ్డి, సెస్ డైరెక్టర్ హరి చరణ్ రావు, నాయకులు మెడికల్ రాజిరెడ్డి పాల్గొన్నారు.

బీజేపీ గెలుపు కోసం పని చేయాలి

నవతెలంగాణ-మంథని

మంథని నియోజకవర్గంలో బీజేపీ గెలుపు కోసం కార్యకర్తలు పని చేయాలని ఆ పార్టీ జాతీయ నాయకులు మురళీధర్‌రావు అన్నారు. బుధవారం మంథని పట్టణంలోని మహాలక్ష్మి గార్డెన్‌లో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్సీలు కేశవ్ ప్రసాద్, మురళీధర్‌రావు పాల్గొని మాట్లా డారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంట్ కో కన్వీనర్ వెంకటేష్ గౌడ్, మంతిని అసెంబ్లీ కో కన్వీనర్ నాంపల్లి రమేష్, జిల్లా అధికార ప్రతినిధి పోతర వేణి క్రాంతికుమార్, అసిఫాబాద్ ప్రబారి ఖ్యాతం వెంకటరమణ, మండలాల అధ్యక్షులు జంగాపల్లి అజయ్ పాల్గొన్నారు.

గడప గడపకు కాంగ్రెస్ ప్రచారం

నవతెలంగాణ-పెగడపల్లి: పెగడపల్లి మండల పరిధిలోని మద్దులపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ సతీమణి కాంత కుమారి గడప గడపకు ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బుర్ర రాములు గౌడ్, సర్పంచ్‌లు ఈరెల్లి శంకర్, తాటిపర్తి శోభారాణి, రవి నాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఒరుగుల శ్రీనివాస్,ఉపాధ్యక్షులు సంధి మల్లారెడ్డి, తడగొండ రాజు, ప్రధానకార్యదర్శులు చాట్ల భాస్కర్, గోగూరి సతీష్‌రెడ్డి, పూసాల తిరుపతి, కడారి తిరుపతి, సింగసాని స్వామి, విష్ణు, మల్లేశం, సుధీర్ నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల పూజలు

నవతెలంగాణ-ధర్మారం: మండలంలోని బొట్లవనపర్తి గ్రామ సర్పంచ్ రెడపాక ప్రమీల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కొప్పుల ఈశ్వర్ మరోసారి విజయం సాధించాలని శ్రీ సీతారామ ఆంజనేయ ఆలయంలో పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కరెంట్ లూజ్ వైర్లను సరిచేయాలి

నవతెలంగాణ-వీర్నపల్లి



లూజ్ వైర్లను పరిశీలిస్తున్న లైన్‌మెన్

వీర్నపల్లి మండలం అడవి పదిర గ్రామంలో లూజ్ వైర్లు చేతికి అందే ఎత్తులో ఉన్న కరెంట్ తీగలను రైతులతో కలిసి బుధవారం లైన్‌మెన్ వెంకట్ పరిశీ లించారు. పంట పొలాలలో లూజ్ వైర్ల్ ఉన్నాయని రెండేళ్ల నుంచి చెప్పినా పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా లూజ వైర్లను సరిచేయాలని స్థానిక లైన్‌మెన్‌ను కోరారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే కరెంట్ తీగలను సరి చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో రైతులు ఉన్నారు.

జ్ఞానదీప్ పాఠశాలలో ఘనంగా ఎల్లో డే

నవతెలంగాణ-ఎల్లారెడ్డిపేట



ఎల్లో డేలో పాల్గొన్న విద్యార్థులు

ఎల్లారెడ్డి పేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ గ్రామంలోని జ్ఞానదీప్ హైస్కూల్లో బుధవారం ఎల్లో డే వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు ఎల్లో రంగు దుస్తులతో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆటపాటలతో, నృత్యాలతో సంబరాలు చేసుకు న్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎం. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు చదువులతోపాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. పదో తరగతి విద్యార్థులు పరీక్షలు సమీపిస్తున్నందున క్రమశిక్షణతో శ్రద్ధతో చదివి మంచి ర్యాంకులు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రిన్సీ జార్జ్, ఏవో పద్మావతి, ఉపాధ్యాయులు ఎం.అనిత, జి.లహరి, బి.రజిత, సీహెచ్ భావన, ఎం.ఉమ, పి.మౌనిక, ఎం.సంధ్య, సీహెచ్ వెంకటలక్ష్మి, పి.నిఖిత, యు.నిష, జి.జ్యోతి, అరుణ్‌కుమార్‌లు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

కనీస మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు

- జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యానాయక్

నవతెలంగాణ-సిరిసిల్ల:



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న అదనపు కలెక్టర్

వానకాలం వరి ధాన్యాన్ని కనీసం మద్దతు ధరకు రైతుల నుంచి కొనుగోలు చేస్తామని జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యా నాయక్ తెలిపారు. కలెక్టరేట్‌లోని తన చాంబర్లో జిల్లా అదనపు కలెక్టర్ వరి పంటకు మద్దతు ధర ప్రచార పోస్టర్‌ను ఆవిష్క రించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో వానకాలం ధాన్యం కొనుగోలుకు ఇప్పటికీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా అదనపు కలెక్టర్ తెలిపారు. రైతులు పండించిన పంటను జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తే కనీస మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి నక్క శ్రీనివాస్, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ జితేంద్ర ప్రసాద్, జిల్లా పౌర సరఫరాల అధికారి జితేందర్‌రెడ్డి, జిల్లా సహకార అధికారి బుద్ధనాయుడు, ఏపీవో పాపారావు పాల్గొన్నారు.

చెట్టుపై నుంచి కిందపడి ఒకరి మృతి

నవతెలంగాణ-సిరిసిల్ల క్రైం: చెట్టుపై నుంచి జారిపడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన సిరిసిల్ల మున్సిపల్ పరిధి పెద్దూరు శివారులో బుధవారం చోటుచేసుకుంది.. స్థానికుల వివరాల ప్రకారం.. జగ్గారావు పల్లె గ్రామానికి చెందిన నిమ్మల బాలనర్సియ్య (40) చింతకాయలు కోసేందుకు చెట్టు ఎక్కాడు. తిరిగి దిగుతున్న క్రమంలో చెట్టు పై నుంచి జారిపడి కొమ్మల మధ్య చిక్కుకొని ఊపిరాడక మృతి చెందాడు. పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

హోమ్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు

- నోడల్ అధికారి ఎండీ తఫజుల్ హుస్సేన్

నవతెలంగాణ-సారంగాపూర్

సారంగాపూర్ మండల కేంద్రంలోని అన్ని గ్రామాల్లో హోమ్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్టు నోడల్ ఆఫీసర్ ఎండీ తఫజుల్ హుస్సేన్ తెలిపారు. సీనియర్ సిటిజేన్స్ (పి,డబ్ల్యు,డి. పర్సన్ విత్ డిజేబుల్) కోసం హోమ్ పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్టు చెప్పారు. మండలం మొత్తంలో పిడబ్ల్యుడి 46, 80పై బడిన వృద్ధుల కోసం 40 మొత్తం 86 మందిని గుర్తించి నివేదిక రూపొందించమన్నారు. పోలింగ్ తేదీకి మూడు రోజుల ముందు ఫెసిలిటేషన్ సెంటర్‌ల ద్వారా టీం వైస్‌గా ఇంటి వద్దకే వెళ్లి సీక్రెట్ ఓటింగ్ తీసుకొని ఉన్నట్టు తెలిపారు. ఈ టీంలో తనతో పాటు ఒక పోలీస్ అధికారి, ఒక పోలింగ్ అధికారి, ఒక అధర్ పోలింగ్ అధికారి, ఒక వీడియో గ్రాఫర్, ఒక మొబైల్ వ్యాన్ ఉంటుందన్నారు. తాను సారంగాపూర్ మండలంతో కలిపి మొత్తం నాలుగు మండలాలకు నోడల్ అధికారిగా వ్యవహరిస్తున్నట్టు సారంగాపూర్ తహసీల్దార్ తఫజుల్ హుస్సేన్ తెలిపారు.

బీసీ బిడ్డను ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలి

నవతెలంగాణ-మంథని: బీసీ బిడ్డను ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని బహుజన సేవా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసుకే యాదవ్, బీసీ సంఘాల జిల్లా జేఏసీ అధ్యక్షుడు పిల్లి శేఖర్ అన్నారు. బుధవారం మంథని పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా బహుజన వాదాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లే క్రమంలో బీసీ లీడర్ పుట్టమధుకు తమ మద్దతు తెలుపుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బహుజన సేన రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ ప్రసాద్‌గౌడ్, బీసీ సంఘం నాయకులు పెద్దపల్లి మధుకర్, శేఖర్, సమ్మన్న, జక్కుల సతీష్‌రెడ్డి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

c m y k